Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 155 | మంగళవారం | ఫిబ్రవరి 17, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 155 | Tuesday | 17 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## హలో ఫ్రెండ్...! హౌఆర్‌యూ..?

- సీఎం చంద్రబాబును పలకరించిన బిల్ గేట్స్
- మంత్రులను బిల్ గేట్స్‌కు పరిచయం చేసిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? ఇదీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి బిల్ గేట్స్ పలకరింపు. సోమవారం ఏపీలో పర్యటించేందుకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. చంద్రబాబును చూడగానే.. బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు.

- మిగతా 2లో..

- దర్శనం కావాలంటే దండన తప్పదా..
- శివాలయాలలో ఈ అల్లర్లు ఏమిటీ..!
- సొమ్ము భక్తులది సోకు అధికారులదా....
- భక్తులు లేకుంటే ఈ అధికారులు భజన చేసుకుంటారా...
- నాడు శ్రీశైలం..నేడు శ్రీకాళహస్తి..
- క్యూలైన్ లో స్పృహ తప్పి న మహిళా భక్తురాలు...
- ఆపై శివైక్యం చెందిన వైనం
- అనారోగ్యమే ఆమె మృతికి కారణమా ..?
- కారణం ఏదయినా అపచారం ఆ శివయ్యకే ఆపాదిస్తున్నారుగా..
- పోలీసులు అత్యుత్సాహం.. నిర్లక్ష్యం ఉన్నట్లేనా.
- జిల్లా ఎస్పీ ప్రణాళికలు ఫలించలేదా.
- నాడు తిరుమల నేడు శ్రీకాళహస్తి లో ...
- భక్తుల నియంత్రణలో వైఫల్యం చెందారా...
- ముందస్తు ప్రణాళికలు లేకపోవడమే ఇలానా..
- శివసాన్నిధ్యంలోనే ఇన్ని లీలలా...
- ఆలయాల్లో ఈ అపచారాలు జరగొచ్చా...
- ఆధ్యాత్మిక చింతన లేని అధికారులతోనే ఇలానా..
- భగవంతుడికి భద్రత లేదు... ఇక భక్తుల సంగతి సరే..సరే..
- అధికారుల నిర్లక్ష్యం అసమర్థతే అన్నింటి కి మూలమా...!
- అయ్యా శివయ్య ఏమిటయ్యా ఇది...

# తప్పు భక్తులదా.. దేవుడిదా..?



(రామమోహన్ రెడ్డి)

భక్తి అనేది దేవుని పట్ల లోతైన ప్రేమ, గౌరవం మరియు నిబద్ధతను సూచిస్తుంది. ఇది దైవానికి అంకితం చేసే ఒక బలమైన భావన, ఇది ఆరాధన, సేవ మరియు నమ్మకంతో వ్యక్తీకరించబడుతుంది. భక్తి హిందూమతం మరియు ఇతర మతాలలో ఒక ముఖ్యమైన అంశం, ఇది దేవుడితో సంబంధం ఏర్పరచుకోవడానికి ఒక మార్గందేవుడు లేదా దైవం ని ఆస్తికులు విశ్వాన్ని సృష్టించి, నడిపేవాడు అని నమ్ముతారు. ఏకేశ్వరోపాసకులు దేవుడు ఒక్కడే అంటారు. బహుదేవతారాధకులు, ధార్మిక వేత్తలు, దేవుడిని అనేక పేర్లతో పిలుస్తారు. వాటిలో ముఖ్యమైనవి సర్వాంతర్యామి, సర్వజ్ఞుడు, కరుణామయుడు, సర్వలోకాల ప్రభువు, సృష్టికర్త, ఆదిఅంతం లేనివాడుఇక దేవాలయం అంటే హిందూధర్మంలో దేవాలయాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. అసలు ఈ దేవాలయమంటె ఏమిటి? ఈ దేవలయాలు ఎందుకు? అన్న ప్రశ్నలు తలెత్తినప్పుడు, 'దేవానాం దేవస్య వా ఆలయా అని సమధానమిచ్చారు.

2 పేజీలో..




### శివ స్వామి భక్తులపై పోలీసులు
## లాఠీచార్జ్ అవాస్తవం

జిల్లా ఎస్ పి. యల్.సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : బ్రహ్మోత్సవాల సందర్భంగా గతంలో నంది వాహనం ఊరేగింపు సమయం లో ఎదురైన అనుభవాలను దృష్టి లో ఉంచుకొని స్వామి వారి వాహనాలను మోయు వారిని ముందుగా గుర్తించి వారికి డ్రెస్ కోడ్ ఇవ్వడం జరిగిందని , ఈ విషయాన్ని చాలా సార్లు మీడియా ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు

2 పేజీలో..

## అది అసత్యం
### శ్రీకాళహస్తి ఈవో బాపిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాళహస్తి : మహాశివరాత్రి ఉత్సవాలలో తోపులాట,దర్శనం కోసం భక్తులు ఇబ్బందులు ఎదురవ్వడం అనే ప్రచారం అవాస్తవమని శ్రీకాళహస్తి ఈవో బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు మహిళా భక్తురాలు మృతి అనేది ఆలయంలో కాదని ఇలాంటి ప్రచారం చేయడం మంచిది కాదని ఆయన ఖండించారు.

## నేడు మోడీతో మాక్రాన్ భేటి



న్యూఢిల్లీ : నేడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. మాక్రాన్ భారత్ పర్యటన సందర్భంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపైనా, ప్రాంతీయ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరపనున్నారు. నేడు మోడీ, మాక్రాన్‌లు ముంబయిలో కలవనున్నట్లు అధికారిక ప్రకటన తెలిపింది. రేపు మధ్యాహ్నం 3.15 నిమిషాల నుంచి 5.15 నిమిషాల దాకా ముంయిలోని లోక్‌భవన్‌లో ఇద్దరు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు.

## మీ పాలన గ్రేట్



- ఆర్జీజీఎస్ సందర్శన అనంతరం బిల్ గేట్స్ వ్యాఖ్య
- డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సీఎం
- ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తెస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానిం చారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్

2 లో..

## రాజస్థాన్‌లో అగ్ని ప్రమాదం..
### ఏడుగురు సజీవ దహనం

జైపూర్ : రాజస్థాన్‌లో రసాయన కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో ఇద్దరు కార్మికులు యూనిట్ లోపల చిక్కుకున్నట్లు అధికారులు సోమవారం తెలిపారు. బివాండి జిల్లాలోని కురుక్షేత్ర-కరోలి పారిశ్రామిక ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.



- మిగతా 2లో..

# ఏపీ కొత్త దశ-దిశ

### ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నాం

- బిల్ గేట్స్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పాలనా విధానాలపై సీఎం ప్రజెంటేషన్
- కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలుపై బిల్ గేట్స్ ప్రశంసలు
- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్రగా గేట్స్ కితాబు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సాధికారతకు ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి... ముందుగా గేట్స్, ఆయన బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి తాను బిల్ గేట్స్‌ను కలిశానని... హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించానని... మైక్రోసాఫ్ట్ రాకతో ఇప్పుడు హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలబడిందన్నారు.

2 లో..





# సంపాదకీయం

## పక్కా నీటి ప్రణాళికలే మేలు !

పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించాలంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలిచ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఃూష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్టానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది.

ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్ధంగా సాగాల్సిన విషయం. ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# ఏపీ కొత్త దశ-దిశ

రాష్ట్ర విభజన అనంతరం తాను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీలో వనరులకు లోటు లేదని, సంపద సృష్టి జరగాల్సి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్నినెంబర్‌వన్ చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**చంద్రబాబు విజనరీ అని అనాడే తెలిసింది**

సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్...డిజిటల్ విప్లవానికి భారత్‌లో బలమైన పునాదులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. తాను మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని అనాడే గ్రహించినట్టు వెల్లడించారు. ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత దగ్గరగా ఉన్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నది తన ఆశయమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సరైన రీతిలో... తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందన్నారు.

విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏఐ-టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పిన బిల్ గేట్స్, వ్యవసాయం రంగం చాలా ముఖ్యమైనదిగా అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం...టెక్నాలజీని రైతులకు అందించేందుకు... ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేస్తూ కృషి చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఇంతలా వినియోగించడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం అభినందనీయమని చెప్పారు. విపత్తుల నిర్వహణ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలు వేసి... ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని సమావేశంలో బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు.

**పది సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 సాకారం**

స్వర్ణాంధ్ర 2047 విజన్, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు. జీరో పావర్టీ, సంపూర్ణ నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత, రైతు-అగ్రి టెక్, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, ఎనర్జీ-ఫ్యూయల్, ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... ఈ 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానమని... దీనికి ఆధార్ ధృవీకరణ, వ్యక్తిగత, కుటుంబ డేటా లేక్, కుటుంబ సమాచారం, రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వ సమగ్ర డేటా, అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరణ, వాట్సాప్ గవర్నెన్స్, డిజి వెరిఫై వంటి అప్లికేషన్ల వినియోగం ద్వారా భవిష్యత్ కోసం పూర్తి సన్నద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ ఆధారిత థీమాటిక్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే క్వాంటం వ్యాలీ-డిజైన్ - ఫౌండ్రీగా అమరావతి, డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు, ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 98 ఏఐ యూజ్ కేసులు, 43 హ్యాకథాన్లు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నాయన్నారు. మొత్తం 7 డేటా లెక్ ప్రాజెక్టులు ప్రారంభించినట్టు తెలిపారు.

**2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా రాష్ట్రం**

స్వర్ణాంధ్ర-2047 నాటికి ముఖ్య లక్ష్యాలు నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 'ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా తీర్చిదిద్దడం, తలసరి ఆదాయం ప్రస్తుతం 3,400 డాలర్లు ఉండగా 2047 నాటికి దీనిని 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులు 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు పెంచడం, నిరుద్యోగితను 4.1 శాతం నుంచి 2 శాతం కన్నా తగ్గించడం, మహిళా కార్మికుల సంఖ్యను 45.8 శాతం 80 శాతానికి పెంచడం, ప్రస్తుతం 72 శాతంగా ఉన్న అక్షరాస్యతను 100 శాతానికి తీసుకువెళ్లడం, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండేలా చూడటం, సగటు ఆయుర్దాయం 85 ఏళ్లు, ఎంఎంఆర్ ప్రతీ లక్ష జననాలకు 5, ఐఎంఆర్ ప్రతీ వెయ్యి జననాలకు 2 కన్నా తగ్గించగలగడం, గర్భిణులలో రక్తహీనత సమస్య, వైద్యంపై వ్యక్తిగత ఖర్చు 5 శాతానికి తగ్గించడమే లక్ష్యం'గా సీఎం చెప్పారు.

**విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యం**

విద్యారంగంలో అనుసరిస్తున్న ఆధునిక విధానాల గురించి కూడా ముఖ్యమంత్రి స్పష్టంగా తెలియజేశారు. ఇందుకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపైనా సంతోషం వ్యక్తం చేశారు. లిటరసీ-న్యూమరసీపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి పెట్టిందని, 35,000 పాఠశాలల్లో చదువుతున్న 13.4 లక్షల విద్యార్థులకు ఉపకరించేలా ఓఆర్ఎఫ్ టూల్ వినియోగిస్తున్నామని సీఎం చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామని వివరించారు. ఏఐ ద్వారా సాగుకు సలహాలు అందించడమే కాకుండా, డ్రోన్లు సహా వ్యవసాయ యంత్రాలను అద్దెప్రాతిపదికన వినియోగించుకునేలా అందుబాటులో ఉంచామన్నారు. తెగుళ్లు, చీడపీడలపై ముందస్తు హెచ్చరికలు చేయడం ద్వారా రైతులు నష్టపోకుండా కాపాడటం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తెలిపారు. గోధార్ ద్వారా పశువుల ఆరోగ్య సంరక్షణ చేపట్టామన్నారు. విద్యుత్-పశు గ్రాసం వినియోగంలో వృధాను తగ్గించగలిగామని చెప్పారు. భూసార పరీక్షలు, మార్కెట్ సలహాలు, సమర్థ నీటి నిర్వహణ సాగులో పెనుమార్పులు తీసుకువస్తున్నామని వివరించారు.

**జూలై కల్లా రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'**

వైద్యరంగంలో తెచ్చిన మార్పులు-సాధించిన ఫలితాలను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. హై లెవెల్ ఎక్స్‌పర్ట్ అడ్వైజరీ గ్రూప్ ఏర్పాటు చేశామన్నారు. డబ్లుహెచ్‌వో, అశోకా యూనివర్సిటీ సహకారంతో నేషనల్ హెల్త్ ఏఐ స్ట్రాటజీ వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్, ఏబీడీఎం (ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్) అమలు సహా తక్కువ ఖర్చుకే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 71 లక్షల మందికి 41 పరీక్షల ద్వారా స్క్రీనింగ్ పూర్తి చేశామని చెప్పారు. 'సంజీవని' కార్యక్రమాన్ని సమగ్ర ఆరోగ్య వేదికగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కుప్పంలో ఇప్పటికే సంజీవని పైలట్ ప్రాజెక్టు చేపట్టగా, విజయవంతమైందన్నారు. 2.9 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయగా, 109 ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 5.2 కోట్ల ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జూలై 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి ఏఐ డాక్టర్‌ను ఇవ్వాలనేది రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టీబీ రోగులకు పోషకాహారం అందిస్తున్నామని, ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో డీఎంఐడీసీ స్థాపించామన్నారు. ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టుగా 'అమరావతి స్కూల్ ఆఫ్ బయోడిజైన్' చేపట్టామన్నారు.

**బిల్‌గేట్స్‌తో మంత్రుల ఇంటరాక్షన్**

సమావేశంలో పలు అంశాలపై ప్రశ్నలు వేసి మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్ గేట్స్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనకు కారణమేంటని మంత్రి పయ్యావుల అడగ్గా..... దీనికి బిల్ గేట్స్ ఆసక్తికర సమాధానం చెప్పారు. నాడు చంద్రబాబు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల టెక్ నిపుణులు చాలా మంది హైదరాబాద్ నుంచే వచ్చేవారని అన్నారు. అదే సమయంలో చంద్రబాబు మైక్రో సాఫ్ట్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో పెట్టాలనే ప్రతిపాదన పెట్టారని బిల్ గేట్స్ తెలిపారు. దీనిపై తమ వద్ద పని చేసే వారి అభిప్రాయం కోరితే... హైదరాబాద్ సెంటర్ ఏర్పాటు చేస్తే తాము వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని బిల్ గేట్స్ సమావేశంలో వివరించారు. ఇప్పుడు కూడా భారతదేశంలో మైక్రో సాఫ్ట్ కంపెనీల్లో పని చేసే చాలా మంది ఉద్యోగుల్లో హైదరాబాద్ వారే ఎక్కువగా ఉన్నారని బిల్ గేట్స్ అన్నారు. ఇక ఏఐ ద్వారా ఆరోగ్య సేవలు ఏ విధంగా అందించవచ్చని బిల్ గేట్స్‌ను మంత్రి సత్యకుమార్ అడిగారు. ఏఐ టెక్నాలజీతో ఆరోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించవచ్చని... నాణ్యమైన, నిపుణుల వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు కూడా అందించే అవకాశం ఉంటుందని గేట్స్ వెల్లడించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బాబు ఏ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా... AI రాకతో ఉద్యోగాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వారం ఢిల్లీలో జరుగుతున్న AI ఇంపాక్ట్ సమ్మిట్‌లో కూడా వల్ల వచ్చే అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి ప్రపంచంలోని AI నిపుణులంతా చర్చిస్తారని గేట్స్ వివరించారు.

# తప్పు భక్తులదా..దేవుడిదా...?

మన ఋషిపుంగవులు. దేవాలయం ప్రార్థన కోసం, పూజ కోసం, దేవతావిగ్రహాలను, ఇతర ఆరాధ్య వస్తువులను ప్రతిష్టించి, వాటి రక్షణకోసం కట్టించిన కట్టడమే దేవాలయమని అన్నారు. అందుకే మనవాళ్ళు దేవలయాన్ని సప్తసంతానాలలో ఒకటిగా పేర్కొన్నారు. కొడుకు లేక కూతురు, తటాకం, కావ్యం, విధానం, ఆలయం, వనం, భూదేవస్థాపనం అనేవి సప్తసంతానాలుగా చెప్పబడ్డాయి. దేవాలయన్ని దేవగృహం, దేవగార, దేవాయతనం, దేవకులం, మందిరం, భవనం, స్థానం, దేవస్థానం, వెష్మం, కీర్తనం, హర్మ్యం, విహారం అని, విమానం, ప్రాసాదం అని పిలవడం జరుగుతోంది. మన సంస్కృతి, కళలు, శిల్పం, వాస్తు, వేదాంతం పురాణం మొదలైన వాటి సంగమ స్థానం హిందు దేవాలయం.

పరిపూర్ణమైన, సుందరమైన ఆలయమంటె మానవశరీరం. ఇక్కడ "తత్" (ఆత్మ) ఇల్లు చేసుకొని జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, పంచభూతాలు, పంచప్రాణాలు, పంచవిషయాలు అంతరంగ వృత్తులు (అంత: కరణ, మనస్సు, చిత్త, బుద్ధి, అహంకారాలు) తమ క్రియలను నిర్వహించడానికి అవకాశాన్ని కల్పించి ఇచ్చింది.దేహమే దేవాలయం. దేహంలో ఉన్న జీవమే పరమత్మ. జీవాత్మ పరమాత్మకంటె వేరన్న అజ్ఞానమే నిర్మాల్యం; నేనే అతనని పూజించాలని అగమాలు ఘోషిస్తాయి. దేవాలయం ఒక దేహం లాంటిది. శిఖరం శిరస్సు; గర్భగృహం మెడ, ముందరి మంటపం ఉదరం; ప్రాకారపు గోడలు కాళ్ళు; గోపురం పాదాలు; ధ్వజ స్తంభమే జీవితం. ఇలా ఆలయం భగవన్మూర్తిగా భావింపబడుతోంది. అందువల్లనే దేవలయాన్ని పవిత్రంగా భావిస్తున్నాము. ఆ స్థలాన్ని పుణ్యక్షేత్రంగా పరిగణిస్తున్నము. అక్కడే మనం విశ్వసిస్తున్నాము.

**దేవాలయ ప్రాచీనత**

భగవంతుడు లేకుండా మానవుడు జీవించలేడననీ, శివుని అజ్ఞ లేనిదే చీమైనాకుట్టందనీ, అందుకనే భగవన్మూర్తిని ఒకచోట ప్రతిష్ఠించి ఆరాధిస్తున్నాము. భగవత్సాక్షాత్కారం కోసమే ప్రతి హిందువు తపన పడతాడు. ప్రయత్నిస్తాడు. అదే పవిత్ర స్థలం. అదే దేవాలయం. అందువల్లనే దేవాలయం భగవంతుడికి మానవుడికి ఉన్న ఒక కొక్కి (లింక్) అని విజ్ఞుల అభిప్రాయం.కానీ ఇంత పవిత్ర ఉన్న దేవాలయాల్లో ఎందుకు దారి తప్పి భక్తుల పట్ల పర్వేటిస్తున్న తీరు చూస్తుంటే అగమ శాస్త్ర పండితులు, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు ఆవేదన చెందుతున్నారు

నానాటికి పెరుగుతున్న భక్తుల ఆధ్యాత్మిక చింతన చూసి అనందపడి అద్భుతమైన దర్శన భాగ్యం కలిగింది భక్తులలో అచంచలమైన భక్తి భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేయకపోగ అనాలోచిత,అపరిపక్వత అసమర్థ నిర్ణయాలతో అనేక మంది భక్తాదుల హృదయాలను బాధించపడే పరిస్థితులు తీసుకుని రావడం హైన్దవ ధర్మం చేసుకున్న దౌర్భాగ్యమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుకోని కారణాలతో అపశృతులు చోటుచేసుకోవడం సర్వసాధారణం. కానీ హిందూ దేవాలయలలో ఏడాదిలో గ్రహణ సమయంలో కూడా తెరిచే ఉంచే శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి ఉత్సవాలలో భక్తుల ఆర్తనాదాలు,అరుపులు కేకలు నిరసనలు చూస్తుంటే తప్పు దేవుడిదా లేక భక్తులదా అన్న ఆలోచన చేయాల్సి రావడం ఆ స్వామి భక్తులు చేసుకున్న దురదృష్టం గా భావించాల్సి వస్తోంది. ఆలయాలను కూడా రాజకీయ వేదికలుగా చేసుకున్న ఈ నాటి దిక్కుమాలిన పరిస్థితులలో ఆలయ ప్రాశస్త్యం, ఆలయ పవిత్ర ను దృష్టిలో ఉంచుకుని భక్తుల తాకిడికి అంచనా వేయలేక అన్ని వసతులు కల్పించలేక ఆలయాల్లో అపవిత్రకు ఆజ్యం పోస్తున్న అధికార యంత్రాంగం పై ఎంతతక్కువ మాట్లాడితే అంత మంచిదేమో అన్న భావన కలుగుతుంది. ఇక ప్రజల రక్షణ కోసం నియమింప బడ్డ పోలీసులు కూడా సంయమనం కోల్పోయి భక్తుల పట్ల ప్రవర్తన కూసా ఆక్షేపనీయంగా మారడం ఒక భాగమైంది. ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస సంఘటనలను దృష్టిలో ఉంచుకుని భక్తుల రాకను అంచనా వేయడంలో కూడా అధ్వాన్నంగా ఉన్నారంటే ఏ వ్యవస్థ ను తప్పు బట్టాలో అర్థం కాని పరిస్థితి. భక్తుల సొమ్ముతోనే భగవంతుడుని పేరుతో జీతాలు తింటూ ఆ భక్తుల శ్రేయస్కరం కోసం పని చేయలేని దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారుల తీరు చూస్తుంటే ఇందుకేనా సనాతన ధర్మం చతికిల బడుతొందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాది తిరుమల ఘటన మరువక ముందే నిన్న శ్రీశైలం నేడు శ్రీకాళహస్తి ఆలయంలో భక్తుల ఇక్కట్లు చూస్తుంటే ఈ అధికార వ్యవస్థ ఎంత దిగజారి పోయిందో అర్థం చేసుకోవచ్చు. జరుగుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన నైతిక బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం రాజకీయ నాయకులు ప్రశ్నించే గొంతు నొక్కాలని చూడటం చూస్తుంటే ప్రజలు ఎలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులలో ఉన్నారన్న అనుమానం కలుగుతోంది. లోపాలను ఎటత్తి చూపితే అవి పాపాలుగా తీసుకునే వ్యవస్థలలో ఉన్నామా అన్న ఆలోచన చేస్తుంటూనే ప్రజల అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఏ ఒక్కరినీ నిందించాలని లేకున్నా ఒక గొప్ప కార్యక్రమం సఫలీకృతం అయ్యేందుకు అందరూ ఓకే విదానం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది జగమెరిగిన సత్యం.ఇక శివయ్య దర్శనం కోసం వచ్చిన ఓ భక్తురాలు కారణం ఏదైనా శివైక్యం చెందడం కూడా ఒకరకమైన చెడు అభిప్రాయాలను రేకెత్తిస్తోంది. పోయిన ప్రాణం ఎటూ రాకపోయిన ఆలయ ప్రతిష్ఠ మాత్రం అభాశుపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికయిన అధికారుల తీరు మారకపోతే జరిగే అనర్థాలకు కూడా బాధ్యత వహించాల్సి రావడం ఖాయమని పలువురు ప్రముఖులు అభిప్రాయం సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు.

### శివ స్వామి భక్తుల పై పోలీసులు
## లాఠీచార్జీ అవాస్తవం

**నంది వాహనం తీసుకొని వస్తున్నప్పుడు కొంత మంది శివ స్వామి మాల దారులు క్రమశిక్షణా రాహిత్యంతో నంది వాహనము ను బలవంతంగా తీసుకోనే ప్రయత్నించగా, వాహనం ఒక వైపు వాలే పరిస్థితి లో, అక్కడ వున్న భక్తులకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉన్నందున, అక్కడ వున్న పోలీస్ వారు సమయస్ఫూర్తితో వ్యవహరించి భక్తులకు ఇబ్బంది లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని**

**జిల్లా పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్క భక్తునికి తక్కువ సమయంలో దర్శనం చేసుకునే లాగా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరిగిందని**

**కానీ కొంత మంది వాస్తవ విషయాలను ధ్రువీకరించు కోకుండా, జరిగిన విషయాన్ని వక్రీకరించి భక్తులను మరియు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారిపై చట్ట పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ సుబ్బారాయుడు హెచ్చరించారు.**

### హలో ఫ్రెండ్...!
# హౌఆర్‌యూ..?

హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ అంటూ సీఎం చంద్రబాబును బిల్ గేట్స్ అడిగారు. ఆ తర్వాత తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి పరిచయం చేశారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను మంత్రి నారా లోకేష్ రిసీవ్ చేసుకున్నారు. విమానాశ్రయం వద్ద బిల్ గేట్స్‌కు స్వాగతం పలికిన బృందంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉన్నారు.

## రాజస్థాన్‌లో అగ్ని ప్రమాదం..

పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఘటన గురించి తెలుసుకున్నారని, వెంటనే సహాయక చర్యలు చేపట్టారని అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సుమితా మిశ్రా తెలిపారు. యూనిట్ లోపల తొమ్మిది మంది చిక్కుకున్నారని, ఇప్పటి వరకు ఏడు మృతదేహాలను బయటకు తీశామని అన్నారు. మిగిలిన ఇద్దరు కార్మికులను రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.



# మీ పాలన గ్రేట్

గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు. ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు.

రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఏపీలోని ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిని గేట్స్ అడిగారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి బ్లాక్ చైన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులను భద్రపరుస్తున్నామని వివరించారు. భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేసి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ డాక్యుమెంట్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఏపీ ఏఐ సెర్చ్ బార్ ను అందుబాటులోకి తెచ్చామని అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. దీనిని పరిశీలించిన బిల్ గేట్స్ పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు.

**సంజీవని ప్రాజెక్టు వెరీ నైస్ : గేట్స్**

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ... దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఏఐ వినియోగం ద్వారా ప్రాథమికంగా వారి సందేహాలను తీర్చేలా వైద్య సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని ప్రశంసించారు. భారత్ బయోడిజైన్ ద్వారా భవిష్యత్తులో వైద్య సేవలు అందించే విధానాన్ని గేట్స్ అడిగి తెలుసుకున్నారు. అల్ట్రా సౌండ్ పరీక్షలు, స్కానింగ్ పరీక్షల కోసం గర్భిణులు ఎక్కువ వ్యయం చేయాల్సి వస్తోందని.. డయాగ్నోస్టిక్స్ సేవలు తక్కువ వ్యయానికే అందితే వారికి వెసులుబాటు ఉంటుందని గేట్స్ వ్యాఖ్యానించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు.

**గేట్స్‌కు యువ అధికారుల ప్రజెంటేషన్**

అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్సు, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆహా అత్యద్భుతం

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్



### సాగులో యాప్, డ్రోన్ల వినియోగం పరిశీలన సీఎం చంద్రబాబుకు, బిల్ గేట్స్‌కు రైతుల ఆత్మీయ స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంకేతిక వినియోగం, ఏఐ ఆధారిత రైతు సేవలను గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి చంద్ర బాబుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఉండవల్లి కరకట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం సందర్శించిన గేట్స్‌కు రైతుల్లో సాంకేతిక వినియోగాన్ని పెంచే కార్యక్రమాలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధి కారులు వివరించారు. వ్యవసాయం-అను బంధ రంగాల్లో దిగుబడి పెంపు, సాగు ఖర్చు తగ్గింపుపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలిపారు. అలాగే నాణ్యమైన పంట ఉత్ప త్తుల ఎగుమతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభించి రైతులకు అధిక ఆదాయం వచ్చేలా ప్రయత్నిస్తున్నట్టు చెప్పా రు. రైతులకు మెరుగైన సేవలు అందిం చేందుకు రైతు సేవా కేంద్రాల్లో అనలిటిక్స్, మానిటరింగ్ డాష్‌బోర్డులు వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మహి ళా రైతులు మణి, అన్నపూర్ణ... ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ గురించి గేట్స్‌కు తెలియజేశారు. ఈ యాప్ ద్వారా ఏ పంటలు పండిం చాలి, సాగునీటి నిర్వహణ, నేల స్వభావం, ధరలు, మార్కెట్ సమాచారం, పురుగు మందుల నియంత్రణ వంటి విషయాలు సులభంగా తెలుసుకుం టున్నామని చెప్పా రు. ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు, వాటి నివారణకు తీసుకో వాల్సిన చర్యలు, అలాగే డ్రోన్ సేవలు పొంది పురుగు మందులను వినియోగి స్తున్న తీరును తెలిపారు. బిల్ గేట్స్ సమక్షంలోనే రైతులు ఏఐ టూల్ ఉపయో గించి, వ్యాధి సోకిన మొక్క ఫోటో తీసి అప్లోడ్ చేశారు. ఆ వ్యాధిని ఏఐ గుర్తించి నివారణ సూచనలు అందించింది. అనంత రం డ్రోన్ సేవను బుక్ చేయగా, మొక్కకు వ్యాధి వ్యాపించిన చోట డ్రోన్ స్ప్రే చేసింది. ఇది స్వయంగా చూసిన బిల్ గేట్స్... రైతులకు ఏఐ-అగ్రి టెక్ సేవలు అత్యద్భు తంగా అందిస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వా న్ని ప్రశంసించారు. మరోవైపు స్థానిక రైతులతో బిల్ గేట్స్ ముఖాముఖి చర్చించారు. మొదటగా వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, బిల్ గేట్స్‌కు మహిళా రైతులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. వారు స్వయంగా వండి తీసుకువచ్చిన స్థానిక వంటలను బిల్ గేట్స్ రుచి చూశారు. ఈ సందర్భంగా సేంద్రీయ సాగు పద్ధతులతో పండించిన ఉత్పత్తులను బిల్ గేట్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పిడి హౌసింగ్ ద్వారా క్షేత్ర స్థాయిలో ఇళ్ళ పురోగతి పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం పరిధిలో పిఎంఏవై 2.0 పథకం క్రింద మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పురోగతిని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నాతి బుజ్జి సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ, లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాన్ని త్వరగతిగా పూర్తి చేయడానికి పీఎం అవాస్ యోజన పథకం కింద 2.50 లక్షల రూపాయలు యూనిట్ విలువను సద్వినియోగం చేసుకోవాలన్నారు.


లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేసే విధానం లో అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా పథకాలు అవహాగానాలను కల్పించాలి అని ఆమె పేర్కొన్నారు.వెలుగుబంద లే అవుట్ ఇళ్ళ నిర్మాణం చేపట్టినా, స్థలాలు కేటాయింపులు జరిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం









### రథం ప్రారంభోత్సవంలో సిపి ఎస్వి రాజశేఖర్ బాబు.. ఆకట్టుకున్న డప్పు వాయిద్యాలు, కోలాటం, బేతాళ నృత్య ప్రదర్శనలు..

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. సోమవారం సాయంత్రంవన్ టౌన్ శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవానికి నగరవాసులు కర్పూర నీరాజనా లతో స్వాగతం పలికారు. శతాబ్దం నుంచి ఆనవాయితీగా వస్తున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, పాత శివాలయం శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్లు, బ్రాహ్మణ వీధి శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున స్వామి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు, పండితుల వేదమంత్రోచ్ఛారణ నడుమ సుందరంగా వివిధ పుష్పాలంకర శోభితంగా తీర్చిదిద్దిన రథం పై నెలకొల్పారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకటలక్ష్మి వరప్రసాద్, దుర్గగుడి ఈవో శీనా నాయక్ తో కలిసి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు రథోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ సారథ్యంలో రథోత్సవం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నిర్వహించడం హర్షనీయమన్నారు. విజయవాడ ప్రజలలో రథోత్సవం పండుగ వాతావరణం నెలకొల్పిందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ అందిస్తున్న సేవలు మిరుప మానమని పేర్కొన్నారు . రథోత్సవంలో భాగంగా మేళ,తాళ, డప్పులు వాయిద్యాలు, బేతాళ వేషాలు, విచిత్ర వేషధారణలు, బేతాళ నృత్య ప్రదర్శనలు, శ్రీ విజయ్ విఠల్ భజన మండల మహిళల చే కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేద పండితుల వేద పఠన ములతో కెనాల్ రోడ్ రథం సెంటర్ నుంచి ప్రారంభమైన రథోత్సవం వినాయక స్వామి గుడి మీదుగా తిరిగి మరల రథం సెంటర్ కు చేరుకుంది. నవరోత్సవాన్ని కనులారా తిలకించేం దుకు రోడ్డుకు ఇరువైపులా నగరవా సులు కిక్కిరిశారు.

కార్యక్రమంలోవెస్ట్ ఏ డి సి పి గుణ్ణం రామకృష్ణ, ఎసిపి దుర్గారావు, వన్ టౌన్, టూ టౌన్, భవానిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్లు గున్నం రామ్, చిన్న కొండలరావు, ఉమామహే శ్వరరావు తో పాటు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాత శివాలయం ఈవో నటరాజన్ షణ్ముగం, బుద్ధ వారి దేవస్థాన పాలకమండలి చైర్మన్ పిల్లా సుదర్శన్ రావు తోపాటు దుర్గ గుడి, బుద్ధ వారి గుడి, పాలకమండలి సభ్యులు, పాత శివాలయం పాలకమండలి మాజీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, దేవస్థానం అధికారులు, శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ప్రతినిధులు, నగరవాసులు పాల్గొన్నారు.







## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 145 అర్జీలు



- ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి
- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి కార్యక్రమానికి 145 అర్జీలు వచ్చాయని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి అర్జీదారులు సంతృప్తి చెందేలా దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి రెవెన్యూ, రెవెన్యూయేతర అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో 62 రెవెన్యూ అర్జీలు, 83 రెవెన్యూయేతర అర్జీలు వచ్చాయి. రెవెన్యూయేతర అర్జీల్లో పురపాలక శాఖకు 24, పోలీసు శాఖకు 18, డీఆర్‌డీఏకు 7, గృహనిర్మాణానికి ఆరు అర్జీలు వచ్చాయి.

పంచాయతీరాజ్‌కు 4, వ్యవసాయ, ఆరోగ్య శాఖలకు మూడు చొప్పున అర్జీలు అందాయి. విద్య, మార్కెటింగ్, విభిన్న ప్రతిభావంతులు, రహదారులు-భవనాలు, ఆర్ఐవోకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. విద్యుత్, ప్రజా రవాణా, ఎండోమెంట్, పశుసంవర్ధక, డ్వామా, అడవులు, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. రెవెన్యూ మరియు రెవెన్యూయేతర దరఖాస్తులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంపై క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సత్వర పరిష్కారానికి కృషిచేయాలన్నారు.

### సాంకేతిక ప్రపంచానికి కొత్త దారులు చూపిన.. సేవా మార్గంలో మానవత్వానికి సరికొత్త అర్థం చెప్పిన..

## ఆత్మీయ అతిథికి హార్దిక స్వాగతం..



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: విజయవాడ పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. పచ్చని మొక్కను అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, షిరిన్ బేగం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బిల్ గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి గౌరవ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలను బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరయ్యారు.



## సీఎంఆర్ కమిషన్ల కోసం బేరసారాలు అవాస్తవం -ఏపీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఖండన

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్రంలో రైస్ మిల్లింగ్ పరిశ్రమకు సంబంధించి ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. సీఎంఆర్ (CMR) విషయంలో రాష్ట్ర మంత్రులతో మిల్లర్లు కమిషన్ల కోసం బేరసారాలు కుదుర్చుకున్నారంటూ వచ్చిన వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని అసోసియేషన్ స్పష్టం చేసింది.ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూర్య ప్రకాశరావులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ పత్రిక తమకు అనుబంధంగా ఉన్న ఒక రాజకీయ పార్టీకి ప్రయోజనం చేకూర్చే దురుద్దేశంతోనే ఇటువంటి నిరాధారమైన ఆరోపణలతో కథనాన్ని ప్రచురించిందని వారు ఆరోపించారు.

రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎవరితోనూ ఎటువంటి బేరసారాలు గానీ, కమిషన్ ఫిక్సింగ్‌లు గానీ జరపలేదని, మిల్లర్ల మీద ఎవరి ఒత్తిడి లేదని వారు స్పష్టం చేశారు.రైస్ మిల్లర్ల వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా ఇటువంటి కథనాలు రాయడం తగదని హితవు పలికారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, బియ్యం సేకరణకు సంబంధించిన సమస్యలను అధికారులతోనూ, ప్రభుత్వ పెద్దలతోనూ చర్చించి పరిష్కరించుకోవడం ఆనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమ అన్ని పార్టీలను సమదృష్టితో చూస్తుందని, కేవలం రైతుల సంక్షేమం, మిల్లర్ల ప్రయోజనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) అవసరాలకు సహకరించడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వేలాదిమంది కార్మికులకు, లక్షలాది మంది రైతులకు అండగా నిలుస్తున్న ఈ పరిశ్రమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా నిరాధారమైన ఆరోపణలు చేయవద్దని, పరిశ్రమను రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.



## సమగ్రాభివృద్ధికి దారితీసే బడ్జెట్

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండలంలోని గడ్డమనగు గార్డెన్స్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, మాదేపల్లి శ్రీనివాస్, నాలి శ్రీనివాస్, నూకల శ్రీనివాస్,శివకుమార్, వంశీ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలు అందరికీ నులిపురుగుల మాత్రలు మింగించాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

నేడు జరగబోయే నులిపురుగుల నివారణా దినోత్సం కావున, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని పిల్లలు అందరికీ వారి వయసును బట్టి నిర్ణయించిన మోతాదు ప్రకారం నులి పురుగుల మాత్రలు మింగించాలని, రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు నీలుఫర్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యురాలు నిలు ఫర్ ఆధ్వర్యంలో నేషనల్ డివార్మింగ్ డే పై పిహెచ్సి పరిధిలోని లోని ఆశలకు, ఏఎన్ఎం లకు, ఎం ఎల్ హెచ్ పి లకు, హెల్త్ అసిస్టెంట్ లకు సమావేశం నిర్వహించారు. జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ రేపు జరిగ బోయే జాతీయ నులి పురుగుల రోజును 100% జరగాలి అని, మిగిలిన వారికీ 24.02.2026 నా మాఫ్ డే వెయ్యటం జరుగుతుందనీ, అయితే 1సంవత్సరం నుండి 2సంవత్సరాలు వరుకు అర టాబ్లెట్ (గుండు చేసి అంటే పొడి చేసి పోయాలి ) 2నుండి 5సంవత్సరాలు వారికీ పూర్తి టాబ్లెట్ (వీరికి కూడా టాబ్లెట్ ను పొడి చేసి పోయాలి, తరువాత నీరు త్రాగలి ) 6నుండి 19సంవత్సరాలు వరుకు వారికీ పూర్తి టాబ్లెట్ ను నోటిలో పెట్టి సప్పరించాలి, తరువాత నమిలి మింగాలి అని, గొంతు లో చిక్కు కుంటే ఎలా బయటకు రానించాలో ప్రాక్టికల్ గా చెప్పటం, అలాగే అమర్జెన్సీ మందులు పెట్టాలి వాంతులు, ఫీవర్, వీక్నెస్ వారికీ, పారాసెటల్, డామోపిదనే, ఓ ఆర్ ఎస్, మాలిటిమిటమేనే వంటి టాబ్లెట్స్ ను అందురు దగ్గర ఉంచండి, పిల్లలందరూ ముందు హ్యాండు వాషినింగ్ చేయించాలి హ్యాండ్ వాషింగ్ లో 6 నుండి 7పద్ధతులు చెప్పటం జరిగింది. పాల్గొనవారు పీహెచ్ఎం భద్రకాళి, హెచ్ ఏ లు శ్రీనివాస్, రాత్తయ్య, సతీష్, సత్తి, ఏఎన్ఎం లు చంద్రమ్మ, లక్ష్మి,పార్వతి, మహేశ్వరీ, సిహెచ్ఓ లు పవన్, మంగ, అనూష, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

### -భక్తజనంతో పోటెత్తిన క్షీరా రామం, శివదేవుని చిక్కాల శివాలయం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసి ఉన్న పంచారామ క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. భక్తులు తెల్లవారుజా ము నుంచి కూడా స్వామివారిని దర్శించుకోవడం, అభిషేకాలు చేయించుకోవడం జరిగింది. జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా త్వరగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీసాల రామచంద్రరావు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సేవలందించారు, స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు సేవలందించాయి. మంత్రి నిమ్మల రామానాయుడు స్థానిక వీర భద్ర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. వట్టం గణేశ్వర రావు, మానేం బసవ రాజు పాల్గొన్నారు.సిఐకే రజనీ కుమార్ నేతృత్వంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా శివదేవుని చిక్కాల గ్రామంలో భారీగా భక్తులు స్వామివారిని దర్శించుకుని, అక్కడ భారీగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానాలు సుందరంగా తీర్చిదిద్దారు. దేవస్థానం చైర్మన్ కర్ర వెంకట సత్య రాజేశ్, ఈఓ కే విద్యాసాగర్, అర్చకులు ర్యాలీ సూర్య ప్రకాశరావు నేతృతంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అభిషేకాలు అధిక సంఖ్యలో పాల్గొని చేయించుకున్నారు. పిల్లలు పుట్టని వారు , మగ పిల్లలు పుట్టాలనుకునే వారు, కొబ్బరి మొక్కలను దేవాలయం ప్రాంగణం నాటడం ఇక్కడ ఆనవాయితీగా ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు కొబ్బరి మొక్కలు నాటారు. ప్రముఖులు, వీఐపీలు స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా గ్రామోత్సవం

ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు



శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహో త్సవములలో భాగముగా 16 ఫిబ్రవరి 2026 సాయంత్రం నాలుగు గంటలకు వాహనముపై శ్రీ స్వామివార్లను గ్రామోత్సవము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్ మాన్ ఎం రాంచంద్రరావు, సీఐ రజనీ కుమార్,ఈఓ శ్రీనివాస్ రావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు,పాల్గొన్నారు.

### పాలకులతో పాటు అధికారులు, ప్రజలు

# సమన్వయంతో ముందుకెళ్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యం

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



పాలకులతో పాటూ అధికారులు, ప్రజలు కూడా సమన్వయంతో ముందుకెళ్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దీనిలో ప్రజా భాగస్వామ్యమే అత్యంత కీలకమని ఆయన వెల్లడించారు. ఏలూరు 18 డివిజన్‌లోని పోలీస్ కాలనీ నుండి రాజీవ్ గృహకల్పకు నాబార్డ్ నిధులు కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తోన్న బిటి రోడ్డు నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా పరిశీలించారు. తొలుత ఆయనకు స్థానిక నాయకులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం రోడ్డును పరిశీలించిన ఆయన, ఇదేసమయంలో స్థానికులతో స్వయంగా మాట్లాడారు. ప్రధానంగా అక్కడి వాడకం నీటిని తమ్మిలేరులో కలిపేందుకు ఏర్పాటు చేయాల్సిన తూముల విషయంలో నెలకొన్న ఇబ్బందులును అడిగి తెలుసుకున్న ఆయన, స్థానికులకు ఈ విషయంలో భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఇళ్ళు నిర్మించుకునే సమయంలో తమకు నిర్దేశించబడిన స్థలంలోనే నిర్మాణాలు చేసుకుంటే ఉత్తమం అని అభిప్రాయపడ్డారు. అలాకాకుండా కొంతమంది రోడ్లపైకి, కామన్ సైట్‌లోకి అక్రమంగా భవనాలు నిర్మించేసుకుంటున్నారని, ఇటువంటి వారు భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే ప్రజలు తమకు తెలిపిన సమస్యల్లో లైట్‌లు, డ్రైన్ల సమస్యలున్నాయన్న ఆయన,అన్నింటికీ పరిష్కారమార్గాలు చూపుతామన్నారు. అప్పటివరకూ కచ్చా డ్రైన్‌లు తవ్వీ, మురుగునీరు దిగువకు వెళ్ళేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, 18వ డివిజన్ కో ఇంచార్జ్ నందారపు రాధా, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ,14వ డివిజన్ ఇంచార్జ్ గొంగాడి బోసు, మాజీ ఎంపీటీసీ అంబటి రజిని,నాయకులు గొంగాడి సాంబశివరావు, బొమ్మిడి సత్యనారాయణ, లక్కోజు లలిత వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి శ్రీ జగదంబ అమ్మవారి 69వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో వెలసి ఉన్న శ్రీ శ్రీ జగదంబ అమ్మవారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలను ఈ నెల 23వ తేదీ సోమవారం నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం బరింకలపాడులో ఆవిష్కరించారు.అమ్మవారి వార్షికోత్సవాలు భక్తి, శ్రద్ధలతో పాటు ప్రాంతీయ సాంప్రదాయాల ప్రతిబింబంగా ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సంవత్సరం 69వ వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహాభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ భక్తుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, హరినామ సంకీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఉత్సవాల సమయంలో ఎటువంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వాలంటీర్ల బృందాలతో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యం, భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు, అమ్మవారి భక్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జగదంబ అమ్మవారి ఉత్సవాల ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి కృష్ణయ్య, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టిక ఆహారశీ సక్రమంగా అందించాలి

### శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా తనిఖీలు చేశారు.సోమవారం ఉదయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు.చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలు, హాజరు



నమోదులు, స్టాక్ రిజిస్టర్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అందిస్తున్న భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పిల్లల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు సమయానికి పోషకాహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలియజేశారు.కేంద్రంలో తాగునీరు, శుభ్రత, మరుగుదొడ్లు, వంటగది నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మత్తులు, సామగ్రి కొరత ఉంటే వెంటనే నివేదించాలని తెలిపారు.ప్రభుత్వం చిన్నారుల పోషణ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ర్యాలి గ్రామంలో టీడీపీ బూత్ కన్వీనర్ల సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని పార్టీ కార్యాలయం లో సోమవారం బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ర్యాలి గ్రామ పరిధిలోని 60, 61 బూత్‌లలో పార్టీకి అధిక మెజార్టీ లభించిన నేపథ్యంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. బూత్ స్థాయిలో కృషి చేసిన కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలను అభినందించేందుకు ఆంధ్రప్రదేశ్ విత్తనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిల్ల జగదీశ్వరి, పురుషోత్తం దంపతులు హాజరయ్యారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ర్యాలి గ్రామంలో పార్టీకి గణనీయంగా ఓట్లు పెరిగినట్లు వారు పేర్కొన్నారు. బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అధిక మెజార్టీ సాధించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పెండెం వెంకన్న, జగన్మోహిని కేశవ స్వామి చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, పాలింగి రవిచంద్ర, ఉలవల కృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రాంబాబు తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలోని వడ్డీ గూడెం గ్రామం వద్ద శబరి గోదావరి సంగమ తీరాన వెలసియున్న శ్రీ సతీ పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి పురాతన ఆలయం వద్ద, భక్తుల హశద్వానాల మధ్య వైభవంగా పండువగా శివపార్వతుల కళ్యాణం జరిగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు వేకువ జామున నిద్రలేచి శబరి గోదావరి సంఘమ తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి సతీ పార్వతీ రుద్ర కోటేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆలయ చైర్మెన్ బొర్రా ఆదినారాయణ మరియూ కమిటీ సభ్యులు, ఎండోమెంట్ వారి ఆధ్వర్యంలో ఆలయానికి వెళ్ళలి వేయించి, ఆలయం చుట్టూ ఉన్న చెట్లపొదలను తొలగించి, చలువ పందిళ్ళను నిర్మించి భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను పాటించారు. ఈ మహాశివరాత్రి పర్వదినముని పురస్కరించుకొని ఆలయం వద్ద తెల్లవారుజామున నాలుగు గంటల నుండి



ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు, స్వామి వాళ్ళ దర్శనాలు నిర్వహించారు. అదేవిధంగా రాత్రి 10 గంటలకు శివపార్వతుల కల్యాణాన్ని భక్తుల శివనామ స్మరణలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, మంగళ వాయిద్యాలతో, అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం యావన్మంది భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. వడ్డీ గూడెం గ్రామంలోని ఈ ఆలయం ఎంతో పురాతనమైన ఆలయం, కాకతీయుల కాలంలోనే ఈ ఆలయంలోని శివలింగం వెలిసింది, ఆ రోజుల్లోనే ఈ ఆలయాన్ని భక్తులు ఇక్కడ నిర్మించారు. అప్పట్లో ఈ ఆలయానికి భక్తులు కొంత భూమిని ఆలయానికి దానం చేసి, ఆ భూమి కవులతో వచ్చే ఆదాయాన్ని దూప, దీప నైవేద్యాలకు కళ్యాణ మహోత్సవానికి ఉపయోగించేవారు. కాలక్రమేనా ఈ ఆలయాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని ఆ భూములను తీసుకొని అప్పటినుంచి ప్రభుత్వం వారు, ఆలయ కమిటీ వారు ఈ ఆలయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జిల్లాలో ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆక్వా రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి అనంతరం కలెక్టర్ నాగరాణి కి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు అక్కడ వివరాలు స్థానిక విలేకరులకు తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఆక్వా జూన్, నాన్ ఆక్వాజన్ - అనే బేదం లేకుండా, అందరికీ యూనిట్కు రూ.1.50 సచ్చిడి కరెంట్ ను ప్రభుత్వం ఏ విధమైన షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని, ఆక్వా మేత దరల పెంపు ఈనెల నాలుగో తేదీ నాటికి కిలోకు రూ.4/- మేర ఫీడ్ ధరలను పెంచారు. గతంలో ముడి సరుకుల ధరలు తగ్గినా, రూ 20 తగ్గించాల్సి ఉన్నా తగ్గించలేదుఅని. ప్రస్తుతం ఫిష్ మీల్ ధరలు పెరిగిన నేపథ్యంలో మళ్లీ దరలు పెంచడం అన్యాము అని ప్రభుత్వం జోక్యం చేసుకుని కిలోకు కనీసం రూ. 20/- తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలి అని అమెరికా టాక్స్ పెంపు పేరుతో ఆక్వా ఉత్పత్తులపై కిలోకు రూ.70/- వరకు ధర తగ్గించారు. అయితే ఆ టాక్స్ తొలగించినప్పటికి ధరలు మాత్రం పెంచలేదు. ఇది రైతుల పట్ల అన్యాయం అని ఫీడ్ ప్లాంట్లు మరియు ప్రాసెసింగ్ యూనిట్లు కలిసి సిండికేట్ అయ్యి రైతులను నష్టపరుస్తున్నా అన్నారు, .ప్రభుత్వం దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలిఅని కోరారు, అలాగే



ఉత్పత్తుల వినియోగం పెంపు: మన దేశంలో రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని దేశీయు,విదేశాల్లో బలోపేతం చేయాలని.,సీడ్ సమస్య ప్రస్తుతం ఈ హెచ్ పి ఉన్న తల్లి రొయ్యల నుంచి సీడ్ దిగుమతి కావడం వల్ల రైతులు నష్టపోతున్నారు. సిఏఏ అద్వారా సరైన పర్యవేక్షణ లేకపోవడం సమస్యను పెంచుతోంది. చెన్నై నుంచి మన రాష్ట్రానికి వచ్చే సీడ్ పై కఠిన నియంత్రణలు. విధించాలన్నారు. ఇడియ చట్ట పరిరక్షణ: రైతులు, పీడ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ యూనిట్లు మరియు హేచరీ యజమానులు అందరూ ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని పారదర్శక వ్యవస్థను అమలు చేయాలి కోరారు, ఈ సమస్యలను అత్యవసరంగా పరిగణించి, ఆక్వా రైతుల ప్రయోజనాలకు, రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులసంఘా నాయకులుగొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, బోనం చినబాబు, తులసి రాంబాబు, సుబ్బరాజు పలువురు ఆక్వా రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

మంగళవారం 17, ఫిబ్రవరి 2026




## సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ రాష్ట్ర నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తో కలిసి రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి ఇందుకూరి నరసింహరాజు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు సజ్జల రామ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు మరియు కోనసీమ జిల్లాలో పార్టీ సీనియర్ల సేవలను గుర్తిస్తూ సంస్థాగ తంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉండేలా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

## రూ.2.40 కోట్లతో రోడ్లకు మంత్రి సుభాష్ శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిది – కాజులూరు**

కాజులూరు మండలంలో రూ.2 కోట్లు 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని ఉండూరు బ్రిడ్జి నుంచి పటవల వరకు రూ.2 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే గొల్లపాలెం నుంచి కుయ్యేరు (చేదువాడ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు) వరకు రూ. 40 లక్షలుతో నిర్మించనున్న రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణం కీలకమని, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఇప్పటివరకు రూ.150 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డైరెక్టర్ దడాల నాగార్జున, ఏఈ లక్ష్మీప్రసన్న, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,మంజేరు ఎంపీటీసీ గండి మణికంఠ, మంజేరు సొసైటీ ధర్మరాజు,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు,యాళ్ళ అంజిబాబు,ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, నాయకులు వేగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి,సలాది నానాజీ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎంపీ హరీష్ బాలయోగి



**ప్రజాభూమి ప్రతినిధి – మామిడికుదురు**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబ సభ్యులను అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికుదురు గ్రామంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గ్యాస్ సిలిండర్ పేలుడు వలన సుమారు 14 కుటుంబాలు వాళ్ళ11 గృహాలు కోల్పోయారని అప్పటికప్పుడే స్థానిక తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా వచ్చి ఆ కుటుంబాలని ఆదుకోవడం జరిగిందన్నారు. దీని గురించి స్థానిక ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్ లతో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయన కూడా వచ్చి స్థానికంగా ఉన్న సమస్యలు అన్నిటిని కూడా పరిశీలిస్తూ కుటుంబాల తోనే మాట్లాడి వాళ్ళని పూర్తిగా ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకుంటూ వాళ్ళందరినీ ఆదుకుంటామని కూడా చెప్పడం జరుగుతుందన్నారు. కొన్ని కుటుంబాలకు స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కుటుంబాలందరూ కూడా ఒకే చోట ఉంటారని చెప్పి కూడా వాళ్ళు మా అందరికీ కోరిక తెలియపరచడం వల్ల వీళ్ళందరినీ కూడా ఒకే చోట ఎక్కడ అవకాశం దొరుకుతుంది అనేది కూడా పరిశీలిస్తున్నామన్నారు.అధికారులు బాధ్యత తీసుకుంటూ ఎక్కడ ల్యాండ్ అవైలబిలిటీ ఉందో దాని ప్రకారం మీరందరికీ ఒకే చోట ఇప్పించే విధంగా కూడా ఏర్పాటు చేద్దామని కూడా వాళ్ళు తెలియజేశారు. నేనే స్వయంగా కూడా ఇల్లు పట్టాలు దగ్గరికి వెళ్లి చూస్తే అక్కడ కొంచెం అడిషనల్ ల్యాండ్ అవైలబిలిటీ ఉంది కాబట్టి దాన్ని కూడా ఏ విధంగా మనం ఉపయోగించుకోగలుగుతాము అనేది కూడా నేను కూడా స్వయంగా ముఖ్యమంత్రి వర్యులు ఈ నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకుని కూడా తీసుకెళ్తూ దీన్ని ఏ విధంగా మనం చేయగలుగుతాము అనేది కూడా బాధ్యత నేను వహిస్తామని కూడా బాధిత కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అదే విధంగా వీళ్ళందరినీ ఇప్పుడు ప్రస్తుతానికి టెంపరరీగా స్కూల్ బిల్డింగ్ లోనే వీళ్ళకి షెల్టర్స్ కేటాయిస్తున్నారు. దాంతో పాటు ప్రతి రోజు కూడా వీరికి కావలసిన భోజనం ఏర్పాటు అయినా సరే లేకపోతే నిత్యావసర వస్తువులైనా సరే మొత్తం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ అందరికీ కూడా వారికి కావలసిన నిత్యావసర వస్తువులు బట్టలైనా లేకపోతే భోజనం ఏర్పాటును కూడా వాళ్ళందరూ కూడా బాధ్యత తీసుకుని వారికి అందజేయడం జరుగుతుందన్నారు. బాధ్యతగా వారికి ఎటువంటి ఇబ్బంది రాకుండా వారికి ఆదుకోవడం, అదే విధంగా బాధిత కుటుంబ సభ్యులు. కానీ వాళ్ళందరూ కూడా ఒకటే, వాళ్ళు అందరూ అడిగింది ఒకటే మాకు ఇందులో ఈ విధంగా మాకు కట్టించమని చెప్పి కూడా ఇక్కడ టెంపరరీ అకామడేషన్ చేయాలన్నారు. దానికి కూడా జనసేన పార్టీ నుంచి ముందుకు వచ్చి దాన్ని ఇక్కడ ఉన్న షెల్టర్ ని ఇప్పుడే ఇమ్మీడియట్‌గా ఒక వారం లోనే పూర్తి చేసే భాధ్యత వాళ్ళు తీసుకున్నారు. దానికి కూడా ఒక ప్రత్యేక ధన్యవాదాలు. వీరందరినీ కూడా ఒకే చోటకి తీసుకెళ్లే విధంగా, వీరందరికీ అంతవరకు టెంపరరీ అకామడేషన్ ఇక్కడే ఇచ్చే విధంగా సరియైన పూర్తి బాధ్యత ఈ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపీ అన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, సామాన్లను ఎంపీ హరీష్ బాలయోగి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి కుదురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనం సత్య నాగేశ్వరరావు(బాబు), మరియు లూటుకుర్రు గ్రామ సర్పంచ్ అడబాల తాతకాపు పాల్గొన్నారు.

## కూనవరం మొగ తవ్వాలని మత్స్యకారులు మహాధర్నా

### అక్రమ చెరువులను ధ్వంసం చేయాలని పిలుపు

**ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం కాట్రేనికోన**




కాట్రేనికోన మండలంలో సముద్ర తీర మత్స్యకార గ్రామాలు ఎక్కువ గాఉంటాయి. వీరిలో ఎక్కువ శాతం పర్రభూమిలో ఉండే చేప లను వేటాడి జీవనం కొనసాగిస్తూ ఉంటారు.గత నాలు గేళ్లుగా కూనవరం స్ట్రెయిట్ కట్ మూసుకు పోయింది.దీంతో సముద్ర జలాలు పర్రలోకే రావడం లేదు. దీంతో పర్ర ఎండి పోయింది.మత్స్యకారులకు చేపల వేట కు బ్రేక్ పడిందని. వీరంతా వలస బాట పట్టారు. దీంతో సోమవారం మూసుకుపోయిన మొగ వద్ద మహాధర్నా సోమ వారం నిర్వహించారు. సుమారు 3,000 మంది మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ పెద్దలతో పాటు మహిళలు, పిల్లలు కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు.మొగ తవ్వాలంటూ నినాదాలు చేశారు. అనంతరం మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీచైర్మన్ నాగిడి నాగేశ్వరరావు ఆందోళన కార్లను ఉద్దేశించి మాట్లాడారు. మొగ మూసుకుపోవటం వల్ల చిర్రయానం, గచ్చకాయలు పోర, పల్లం, నీళ్లరేవు, గెద్దనపల్లి, తదితర గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపల వేట లేక ఆర్థికంగా చితకు పోతున్నారని, సుమారు2300ఎకరాలు కలిగిన పర్ర భూమి ఆక్రమణలకు గురైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్ర భూములో అక్రమ రొయ్యల చెరువులను గుర్తించి ధ్వంసం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మొగ మూసుకుపోకుండా ప్రభుత్వం శాశ్వత ప్రణాళికరూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలా పురం, ముమ్మిడివరం నియోజకవర్గాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.

## పేరవరం రోడ్లో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం పేరవరం రోడ్డులో తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా గాయాలు పాలైన వ్యక్తిని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించగా చికిత్స పొందుతూ మృతి ప్రమాదం జరిగిన వెంటనే వాహనదారుడు ఆపకుండా వెళ్ళిపోవడంతో, మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడు నీలిరంగు గీతల చొక్కా ధరించి ఉన్నాడు. సమాచారం అందుకున్న ఏలేశ్వరం ఎస్సై రామ లింగేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకుని మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతుడు ఎవరనే కోణంలో దర్యాప్తు చేస్తున్నా ఏలేశ్వరం పోలీసులు.

## ఘనంగా ముగిసిన సప్తాహ మహోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

కాజులూరు మండలం ఆర్యవటం గ్రామం ముత్తావారి గరువు రామాలయంలో గత వారం రోజులుగా సప్తాహ మహోత్సవములు ఘనంగా జరిగాయి .సామరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ కంచి గోవిందరాజు గ్రామస్తులు సంయుక్త ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన సప్తాహ మహోత్సవ కార్యక్రమం సోమవారంతో ముగిసింది ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ సహాయ సహకారాలతో నిర్విరామంగా ఏడు రోజులపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భజన బృందాలు వచ్చి రాత్రి పగలు భగవన్నామ సంకీర్తనలతో భక్తులను పులకింప చేశారన్నారు ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ వల్ల మానసిక ప్రశాంతతను పొందటమే గాక ఇటువంటి మహోత్కరమైన దైవ కార్యాలలో పాల్గొనడం ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు అవుతారని అన్నారు సోమవారం ఐదువేల మందికి అన్న దాన కార్యక్రమం ఈ సందర్భంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ప్రతి విద్యార్థికి నూలు పురుగుల మందులు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**



జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్క రించుకుని 17న మలకపల్లి, తాళ్లపూడి, అన్న దేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలందరికీ నులిపురుగుల నివా రణ మాత్రలు (అల్బెండజోల్) పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.అన్నపూర్ణ, డాక్టర్ హారిక గుప్తా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న మొత్తం 3,520 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర (200 మి.గ్రా), 2-19 ఏళ్ల పిల్లలకు ఒక పూర్తి మాత్ర (400 మి.గ్రా) వేయాలి. పిల్లలు ఈ మాత్రను తప్పనిసరిగా నమిలి మింగాలి. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడి శారీరక, మానసిక ఎదుగుదల తగ్గుతుందని కనుక ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు భాగస్వాములై, పిల్లలందరూ మాత్రలు వేసుకునేలా చూడాలని డాక్టర్ అన్నపూర్ణ కోరారు. ఏదైనా కారణం చేత 17వ తేదీన మాత్ర వేసుకోలేక పోయిన పిల్లల కోసం ఈ నెల 24న 'మాప్-అప్- డే' నిర్వహిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు విజయవంతం చేయాలని వైద్యాధికారి ఆదేశించారు.

## మోడేకుర్రు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో ముత్యాలమ్మ గుడి వీధిలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల పక్కనే ఉన్న తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాద ఘటనలో సర్వం కోల్పోయిన మోకా నాగ లక్ష్మి, లేళ్ళ దుర్గాప్రసాద్, లేళ్ల రామకృష్ణ, యాళ్ల నాగులను ఆయన పరామర్శించి బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు బాధితులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ సిబ్బంది ధర్నా

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విఆర్ఓ విఆర్ఏ సర్వేయర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సబ్యులు కిషోర్, సత్యరావు, వాసు, ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వీఆర్వోల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. వీఆర్వోలు సర్వేయర్లు, వీఆర్ఏలు సమస్యలు వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో కిషోర్ మాట్లాడుతూ వీఆర్వో వీఆర్ఏ సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో వీఆర్ఏ సర్వేలకు డిడిఓ గా స్థానిక ఎమ్మార్వో నియమించాలని కోరారు. పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు. మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు. పనికి మేము వ్యతిరే కం కాదని మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు. అమరావతి జాయింట్ కమిటీ పిలుపు మేరకు ఈరోజు రేపు ఎల్లుండి ఈ నిరసన కార్యక్రమం జరుగు తుందని అన్నారు. మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవసరాల కిషోర్, అధ్యక్షులు కొట్టేటి సత్యారావు, సెక్రటరీ రొంగల శ్రీను,డివిజన్ ఈసి సభ్యులు మద్దిల వాసు, కాసాని అనిల్ అప్పికొండ వరప్రసాద్, వీఆర్వోలు మణికంఠ, బాలరాజు, భారతి, లక్ష్మణరావు, రమణ, సూర్యా ప్రకాష్, లక్ష్మణ, షేక్ దాదా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కాలయాపన చేయకుండా తునికాకు టెండర్లు పిలవాలి

**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**



ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే తునికాకు టెండర్లు పిలవాలనీ, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, కార్మికులకు ఉపాధి లభించేలా తునికాకు సేకరణ పనులను తక్షణం మొదలు పెట్టాలనీ, సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు డిమాండ్ చేశారు. మండలంలోని ములకన పల్లి పంచాయతీ పరిధిలో గల వీరపాపన్నకుంట గ్రామంలో సోమవారం ఆయన తునికాకు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యం అయ్యే కొద్ది కార్మికులకు లక్ష రూపాయల ఆదాయం తగ్గే ప్రమాదం ఉందని, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ నిధులను కార్మికుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలనీ, కార్మికుల కష్టాలపై గళంతునికాకు సేకరించే గిరిజన, పేద కార్మికుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించాలని చిన్నబాబు కోరారు. బోనస్ చెల్లింపులో జరుగుతున్న ఆలస్యం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సోయం భద్రయ్య, మోసం శంకర్, రవ్వ. దసరయ్య, శేషయ్య, కామేష్ కారం సుమన్, పిచ్చయ్య, మోసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ సత్తి రామచంద్రరావు అనారోగ్యంతో మృతి



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

అమలాపురం రూరల్ మండలం సవరపాలెం గ్రామస్తుడు మోటారు సైకిల్ మెకానికరు సత్తి రామచంద్రరావు, (బాబులు) 55 సంవత్సరములు అమలాపురం శ్రీనిధి హాస్పిటల్ లో సోమవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. ఇతని కి భార్య ఇద్దరు అమ్మాయిలు పెద్దమ్మాయి తేజస్వి చిన్నమ్మాయి అఖిల. ఈ మృతికి గ్రామస్తులు మాజీ సర్పంచ్ సత్తి నాగబాబు నల్లా ప్రసాద్, భయవరపు కృష్ణ వర్మ సత్తిబాపూజి, కాంగ్రెస్ సత్తిసత్యనారాయణ. సత్తి ధర్మరాజు (అబ్బులు) సత్తి అనిల్ వర్మ. సత్తి. నాగయ్య. సత్తి సూరిబాబు వడగణచినరమణ. సత్తి అయ్యప్ప.సత్తి. అమ్మిరాజు .యాగా.ఓం. యాగా. బ్రహ్మానందం. యాగా. పకాశనంద. సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## మీకోసంలో ఆరు అర్జీలు



**ప్రజాభూమి ప్రతినిది – రామచంద్రపురం**

రెవెన్యూ డివిజనల్ అధికారి, కార్యాలయం నందు జరిగిన మీకోసం కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కే.గంగవరం మండలం కుందూరు గ్రామంలో తక్కువ వచ్చిన భూమిని సర్వే చేసి ఇప్పించవలసిందిగా ఒకటి రామచంద్రపురం పట్టణం, మండలంలో ఇంటి స్థలం ఇప్పించాలని రెండు, రామచంద్రపురం మండలం ఉట్రుమిల్లి గ్రామం లో తక్కువ వచ్చిన భూమిని సర్వే చేసి ఇప్పించాలని మరోకటి. రామచంద్రపురం పట్టణం, మండలంలో ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ కోసం ఒకటి రామచంద్రపురం పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నిషెదించాలంటూ ఒకటి మొత్తం ఆరు దరఖాస్తులు స్వీకరించారు..

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**ప్రజాభూమి ప్రతినిధి – ఎటపాక**



గన్నవరం గ్రామంలో గల శ్రీ కాళి కార్తికేయ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎండిఆర్టీ ఏజెంట్లను సన్మానించిన ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో గత పది సంవత్సరాలుగా ధర్మవరం ఎల్ఐసి ఏజెంట్లు మిత్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పి. విజయ్ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నేడు ఎండిఆర్టీ డే సందర్భముగా ఎల్ఐసి ఏజెంట్లు ఎండిఆర్టీ అర్హత సాధించిన ఏజెంట్ల ను బ్రాంచ్ కార్యాలయంలో దుశ్యాలవాతో సన్మానించామన్నారు. ఎండీఆర్టీ యొక్క ప్రాధాన్యత సాధించవలసిన ఆవశ్యకత కలిగే ప్రయోజనాలు విపులంగా చెప్పడం జరిగింది. తదుపరి గత కొన్నేళ్లుగా అధిక పాలసీల ప్రీమియం అర్హత సాధించిన ఎండిఆర్టీ ఏజెంట్స్ ను సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ ఆనంద్, ఎల్ఐసి ఏం డి ఆర్ టి ఏజెంట్లు సీ,ఎమ్ క్లబ్స్ మెంబర్స్ సంద్ర రమేష్, డివి రమణారెడ్డి, నాగరాజు, లక్ష్మీనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు 556వ జయంతి వేడుకలు..

**రాయలసీమను రతనాల సీమగా శ్రీకృష్ణదేవరాయలు మార్చారు.. కదిరింటి శ్రీరాములు**

**మనమందరం శ్రీకృష్ణదేవరాయల అడుగుజాడల్లో నడవాలి .. మానవల్లి సాయికుమార్**

**మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తిశాలి.. ఫణి కుమార్**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరంలో శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద నుండి తట్టురు బజార్, అంజుమాన్ సర్కిల్, పిఆర్టి స్టేట్, కళా జ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలవేసి బలిజ సోదరులు నివాళులర్పించారు. ధర్మవరం బలిజ సంఘం తాత్కాలిక అధ్యక్షుడు కదిరింటి శ్రీరాములు మాట్లాడుతూ.. తన పరిపాలనా విధానాలతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శనికుడు శ్రీకృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఆయన పాలన గతించి వందల ఏళ్లు గడుస్తున్నా ఆయన సాధించిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు. రాయలసీమను రతనాల సీమగా శ్రీకృష్ణదేవరాయలు మార్చారన్నారు. మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. దేశభాషలందు తెలుగు లెస్స అని మన మాతృభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు అని కీర్తించారు. రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కింది. అంతే కాకుండా చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఆయన కాలం నాటి దేవాలయాలు, పురాతన కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్న దేవాలయాలు. కనుకనే నేటికీ గొప్ప పరిపాలనాదక్షుడిగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. మనమందరం శ్రీకృష్ణదేవరాయల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఫణి కుమార్ మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తిశాలి అని తెలిపారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కదిరింటి శ్రీరాములు, మాసపల్లి సాయికుమార్, పసుపులేటి కళ్యాణ్, సంకు అఖిల్, ఫణి కుమార్, సంద్రా రమేష్, అరవింద్, గుండ్లపల్లి ధనుంజయ, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు, దాసరి సురేష్, శ్యామ్, ఏసీ రాజా, కాశి, కొత్తపేట రవి, సన్ డైరెక్ట్ రమేష్, రామంజి, మహేష్, లోనుకోట బాబు, మిరియాలు అంజి, బలిజ సోదరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకూడదు

- నూతన కమిషనర్ జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎమ్మెల్యే దగ్గుపాటితో కమిషనర్ మర్యాదపూర్వక భేటీ
- పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశం




అనంతపురం, ఫిబ్రవరి 16 : – నగరపాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకుండా పని చేయాలని నూతన కమిషనర్ జశ్వంత్ రావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఇటీవల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటితో ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా నగరంలో ప్రజా సమస్యలపై చర్చించారు. టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల మీద ప్రత్యేకంగా ప్రస్తావించారు. నగరంలోని శివారు కాలనీలతో సహా అన్ని చోట్లా పారిశుద్ధ్యంపై మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. సిబ్బంది పని తీరు మీద ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నగరపాలక సంస్థలోని ఏ విభాగంలో కూడా అవినీతి అన్న ఆరోపణలు కూడా ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎక్కడా రాజీ పడవద్దని ఎమ్మెల్యే ఆదేశించారు.

## పరిటాల శ్రీరామ్ చొరవతో ప్రశాంతంగా కాటకోటేశ్వరస్వామి బ్రహోత్సవాలు

- 10రోజులుగా శ్రమించి అందర్నీ ఏకతాటిపైకి తెచ్చిన శ్రీరామ్
- చాలా ఏళ్ల తర్వాత సాంప్రదాయ పద్ధతిలో ఐక్యంగా ఉత్సవాలు
- అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న శ్రీరామ్
- అన్ని గ్రామాల పెద్దలకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీరామ్





ప్రజా భూమి, ధర్మవరం

గత కొన్నేళ్లుగా వివాదాలు, ఉద్రిక్తతలకు కేంద్రంగా మారిన చిల్లవారిపల్లి కాటకోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు.. ఈసారి ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి సమీపంలో శ్రీ కాటకోటేశ్వరస్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రెండు రోజుల పాటు కొన్ని గ్రామాల ప్రజలు, పలు సామాజిక వర్గాల వారు సాంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. అయితే గత కొన్నేళ్లుగా ఉత్సవాల నిర్వహణలో విబేధాలు వచ్చాయి. దీంతో కొన్ని గ్రామల మధ్య, సామాజిక వర్గాల మధ్య వైషమ్యాలు ఏర్పడి. చాలా సార్లు ఘర్షణలు జరిగి.. ఉద్రిక్త పరిస్థితులు కనిపించేవి. ఈ పరిస్థితిని గమనించిన పరిటాల శ్రీరామ్ గత ఏడాదిలోనే అందర్నీ ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈసారి వేడుకలకు 10రోజుల ముందు నుంచే శ్రీరామ్ స్వయంగా రంగంలోకి దిగి.. అభ్యంతరాలు చెబుతున్న వారితో మాట్లాడారు. గ్రామాల పెద్దల్ని, ఆలయ పూజార్లందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చారు. దీనికి తోడు డీఎస్పీ హేమంత్ కుమార్ కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ విషయంలో చొరవ చూపారు. దీంతో రెండు రోజుల పాటు నిర్వహించిన వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. ఆదివారం చిల్లవారిపల్లి నుంచి స్వామివారి ఆభరణాలను గుర్రాలపై, ఎలవగంపలో ఉంచి కాటకోటేశ్వర క్షేత్రానికి బయలు దేరి సోమవారం తెల్లవారు జామునకు కాటకోటేశ్వర క్షేత్రానికి చేరుకున్నాయి. అనంతరం మధ్యాహ్నం స్వామి వారి గుర్రములతో భక్తుల అగ్నిగుండ ప్రవేశం ఘనంగా జరిగింది. ఈవేడుకల్ని తిలకించడానికి శ్రీసత్యసాయి, అనంతపురం, కడప జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉత్సవాల వివాదాల నేపథ్యంలో ఎస్పీ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో సాంప్రదాయబద్ధంగా అందరూ ఐక్యంగా ఉత్సవాలు నిర్వహించుకునే వారన్నారు. అయితే దురదృష్టవశాత్తు కొన్ని విబేధాలు రావడంతో అనుకోని సంఘటనలు జరిగాయన్నారు. ఈసారి ఇలాంటి వాటికి తావివ్వకూడదని పెద్దలందరితోను మాట్లాడామన్నారు. అందరూ ఐక్యంగా ఉత్సవాల నిర్వహణకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఇందులో పోలీస్ శాఖ వారు సుమారు వారం రోజులుగా ఇక్కడే ఉండి.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేశారన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీ హేమంత్ కుమార్ కి గ్రామస్థులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి చిల్లవారిపల్లి కాట కోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఒక ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతాయని శ్రీరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**17వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఈ నెల 17వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17, 24న చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1 -19 ఏళ్ల మధ్యనున్న 5,99,852 మంది చిన్నారులకి ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, బడి బయటి పిల్లలు, బడి బయట కౌమార దశలో పిల్లలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్, నర్సింగ్, డిగ్రీ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలోని వారు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఇందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డివిఈఓ, డిఎంహెచ్ఓ, తదితర సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం ముందస్తుగా అందేలా చూడాలని, అలాగే జిల్లాలో ఈనెల 17వ తేదీన అన్ని పాఠశాలలు ఇంటర్మీడియట్ ఒకేషనల్ అంగన్వాడి తదితర కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన తర్వాత 1-2 సం.లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలో సగం, 2-19 సం. ల లోపు వారికి మింగించాలన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు ముందస్తుగా అందేలా చర్యలు తీసుకావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించ వచ్చునని పేర్కొన్నారు. 1-2 సం.ల పిల్లలకు సగం మాత్ర 2 సం. పై బడి 19సం.ల పిల్లలకు 400ఎవ్వ ఒక మాత్ర చప్పరిస్తూ మింగించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ-వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా ఫిబ్రవరి 24న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మలోల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి, ఐడిఎస్పీ నోడల్ ఆఫీసర్ డా.సురేంద్రరెడ్డి, ఆర్బీఎస్కె నోడల్ అధికారి డా.విష్ణుమూర్తి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్బీఎస్కె రజిత, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, డిఎంఓ ఓబులు, డిఈఓ ప్రసాద్ బాబు, ఇంటర్మీడియట్ కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ చరిత్ర ఆదర్శనీయం

- బంజారాలోళ్ళు అన్ని రంగాలలో రాణించాలి
- సేవాగడ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: ఎంపీ అంబికా



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ఎంతో ఆదర్శనీయమైనదని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం సేవా గడ్ లో జరిగిన సేవాలాల్ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ సేవా గడ్ సందర్శించుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అంతేగాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ పుణ్యక్షేత్రానికి బంజారా సమాజం వేలాదిగా తరలిరావడం శుభపరిణామన్నారు. దేశవ్యాప్తంగా 20 కోట్ల దాకా ఉన్న బంజారాలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన బంజారా అభ్యున్నతికి కృషి చేస్తున్నదని కేంద్రంలో నరేంద్ర మోది, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించి ప్రపంచానికి దశ దిశ నిర్దేశం చేసారన్నారు. తన జీవితమంతా పేదల కోసం త్యాగం చేశారని సమాజ శ్రేయస్సుకు పాటుపడిన శ్రీ సేవాలాల్ ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు. మానవతా విలువలను పెంపొందించి అనేక విధాలుగా జాతికి సేవ చేసిన సేవా తత్పరుడు, మహనీయుడు, సేవలాల్ మహారాజ్ అని ఎంపీ కొనియాడారు. తాండలలో నివసించిన పేదవర్గాలు కూడా కష్టాలను నమ్ముకొని నిజాయితీగా తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని దురావాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును పొందాలని ఎంపీ అంబిక ఆకాంక్షించారు. గత ప్రభుత్వం గిరిజన బంజారాలకు ఎలాంటి ప్రోత్సాహం అందించలేదని ప్రస్తుతం సేవా గడ్ ఉత్సవాలకు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి సుమారు రూ.50 లక్షల రూపాయల దాకా నిధులు మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తాను సేవాగడ్ లో ఎంపీ నిధుల నుండి సుమారు రూ .10లక్షల వ్యయంతో భోజనశాల నిర్మాణానికి అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు. 47 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతాన్నితాను నందనవనంగా తీర్చిదిద్దేందుకు సుమారు పదివేల మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించామని వాటిని సంరక్షించే బాధ్యత ప్రస్తుత సభ్యులు తీసుకోవాలని కోరారు. బంజారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియం చేసుకోవాలని అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్య వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని గిరిజన బంజారా కుటుంబంలోని పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో సభా మందిరం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సేవా గడ్ లో ఎంతో భక్తి భావం కనిపిస్తోందని రానున్న రోజుల్లో ఈ పుణ్యక్షేత్రం మరింతగా అభివృద్ధి అవుతుందని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం దేశ సేవలో తన ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులను ఎంపీ సన్మానించారు. అంతకుముందు మురళి ఆత్మ శాంతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్టు సభ్యులు జగన్నాథ్ నాయక్, కేశవ నాయక్, అశ్వర్థ నాయక్, శంకర్ లాల్, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, డి.ఎస్.పి శ్రీనివాసులు, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, గుత్తి తాసిల్దార్ పుణ్యవతి, డిటిడబ్ల్యు శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రామలింగారెడ్డి, చిత్రచేడు విశాలాక్షి, తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి, నరస నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, ఇల్లూరు రామాంజనేయులు, రాయల మురళి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి




# రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో శివ పూజలు

## -సిద్ధవటం మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధవటం మండలంలోని శివాలయాలు రెండురోజుల పాటు భక్తుల రాకతో కిటకిటలాడాయి. మండల వ్యాప్తంగా "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రం మారుమోగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి, స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. మండలంలోని నిత్యపూజయ్య కోన, జ్యోతి క్షేత్రం, నీలకంఠేశ్వర ఆలయం, కపర్దీశ్వర కోన, అమరలింగేశ్వర స్వామి, పలు పెన్నా పరివాహక మరియు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పాలు, పెరుగు, తేనె, బిల్వపత్రాలతో పరమశివునికి అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా పలు ఆలయ కమిటీలు మరియు దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్లు, పానకాలు పంపిణీ చేయగా అనంతరం వేలాది మందికి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. సిద్ధవటం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా భక్తి భావం వెల్లివిరిసింది. ముఖ్యంగా పెన్నానది తీరాన ఉన్న ఆలయాల్లో నిత్యపూజయ్య కోనలో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి మరీ స్వామివారిని దర్శించుకున్నారు. చెదురుమదురు ఘటనల మినహా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు మంచినీరు, మజ్జిగ ఇతర వసతులు కల్పించాయి. శివరాత్రి పర్వదినాన మండలమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడంతో భక్తులు ఆది, సోమ వారాలలో భక్తి పరవశంలో మునిగిపోయారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు

## శ్రీకృష్ణదేవరాయలు చిరస్మరణీయుడు -నివాళులర్పించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

శ్రీకృష్ణదేవరాయలు చిరస్మనీయుడని ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు బలిజ సంఘం నాయకులు బలిజ సంఘ అధ్యక్షుడు ప్రసాద్, కడియాల లక్ష్మీ నారాయణ, కొంగనపల్లి మురళి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ బ్యాటరీల ప్రసాద్,యార్వ వెంకటసుబ్బయ్య, సోపాల వీర, కొంగనపల్లి విజయ్ కుమార్, ల ఆధ్వ ర్యంలో పట్టణంలోని పూలంగల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొని శ్రీకృష్ణదేవరాయల విగ్రహా నికి పూలమాలవేసి, టెంకాయలు కొట్టి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. శ్రీకృష్ణదేవరాయల పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో మేలు చేస్తూ పాలనను అందించడం జరిగిందన్నా రు. శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో గుళ్ళు గోపురాలు కట్టించడం , చెరువులు తవ్వించడం జరిగిందన్నా రు. ఎక్కడైనా దేవాలయాలు నిర్మించాలంటే శ్రీకృష్ణదేవరాయలు మతికి రావడం జరుగుతుంద న్నారు. అంత గొప్ప మహోన్నత వ్యక్తిని ఎవరు మరవకూడదన్నారు. ఇన్ని యుగాలైనా కూడా ఆయన చేసిన సేవలు ప్రజలు మరవకుండా ఆయన వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందుగా బలిజ సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి దృశ్యాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపు రం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రిషికేశవ రెడ్డి, వీరయ్య, హరి, రవి, ఆంజనేయులు, రమణ, శ్రీరాములు, బలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్ - రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చొద్దు

## హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయలేని చంద్రబాబు - ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ బడ్జెట్ అని,హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయనిచంద్రబాబు అని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారని, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు పెన్షన్లు అని చెప్పి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసం ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 19నెలల్లో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగ లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవు తుందన్నారు. రాష్ట్రంలో ఇంకా రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తూనే ఉంది అన్నారు. నిరుద్యోగులకు 3000 రూపాయలు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్నా రు. ఆడబిడ్డలకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఏడాదికి 18,000 ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఇంతవరకు వారికి ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.మాజీ మంత్రుల ఇండ్లపైన టిడిపి గుండాలు విరుచుక పడడం ఏమిటన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు.

# భక్తిశ్రద్ధలతో మహా లింగోద్భవ పూజా కార్యక్రమాలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగలు పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు రుద్రాస్వామి ఆధ్వర్యంలో మహా లింగో ద్భవ పూజ కార్యక్రమాల్లో భాగంగా పంచామృత బస్మాభిషేక తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మహా లింగోద్భవ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శివనామ స్మరణ చేస్తూ జాగార కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మహా శివరాత్రి రోజు అర్ధరాత్రి (సాధారణంగా రాత్రి 11:56 నుండి 12:46 వరకు) జరిగే అత్యంత పవిత్రమైన లింగోద్భవ కాలంలో శివుడు లింగరూపంలో ఆవిర్భవించినట్లు విశ్వాసం. ఈ సమయంలో శివలింగానికి బిల్వ పత్రాలతో పూజ, రుద్రాభిషేకం, అర్చన చేయడం ద్వారా 76 జన్మల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని నమ్ముతారు. మహాలింగోద్భవ పూజ ప్రత్యేక అభిషేకం లింగోద్భవ కాలంలో శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, మరియు పంచామృతాలతో రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు.బిల్వ పత్రార్చన శివునికి ప్రీతిపాత్రమైన బిల్వ పత్రాలతో (మారేడు దళాలు) పూజించడం చాలా ముఖ్యం.లింగోద్భవ పూజ శివాలయాల్లో అర్ధరాత్రి వేళ లింగోద్భవ కాలంలో ప్రత్యేక అర్చనలు , హారతులు నిర్వహించడం జరిగిందన్నారు. మహాలింగార్చన పూజ విశిష్టత సంతరించుకుందని తెలిపారు.

# మురళి కోచింగ్ ఆధ్వర్యంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు రూ 50 వేల విరాళం



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

18,19 తేది లలో రెండు రోజులపాటు జరిగే అనంతపురం గంగమ్మ జాతరకు విచ్చేయు భక్తులకు మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు మజ్జిగ పంపిణీ కి రూ.50 వేలు విరాళాన్ని సోమవారం మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ ఆలయ ప్రాంగణంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జాతరకు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం తాగునీరు మజ్జిగ అందజేసేందుకు నగదును అందజేసిన మురళీ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత త్రాగునీరు, మజ్జిగకు 20,000 రూపాయలు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కు 20,000 రూపాయలు, అమ్మవారి అలంకరణకు 10,000 రూపాయలు అందించారు. ఇలాగే మరింత మంది దాతలు సహకారంతో భక్తుల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జర్నలిస్ట్ ఆధ్వర్యంలో, మానవతా ఆధ్వర్యంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజును, మురళీ కోచింగ్ యాజమాన్యాన్ని దుషాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ రాజు, వేణుగోపాల్ రాజు, మానవతా మండల అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, చైర్మన్ బాలసుబ్రమణ్యం, శివయ్య, అర్చకులు ఆదిమూలం రామచంద్ర యాదవ్, రెడ్డి శేఖర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు .

# నా కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలి

## ఎంపీకి వివాహ పత్రికను అందజేసిన నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్లు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలో ఉన్న ఎస్సీ ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో 19వ తేదీ జరగబోయే నా కుమారుడు దిలీప్ కుమార్ రెడ్డి, వైష్ణవి ల వివాహ వేడుకలకు తప్పకుండా హాజరు కావాలని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్లు బూసుపల్లి సోమేశ్వర్ రెడ్డి, బూత్ పల్లి వెంకట స్వామి రెడ్డి, లు సోమవారం ఎంపీ అవినాష్ రెడ్డి ని ఆయన నివాసంలో కలసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# కడపలో 22, 23న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

ప్రజాభూమి, వేంపల్లె



కార్మికులు, ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభలు 22, 23 తేదీల్లో కడపలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా, నియోజకవర్గ ఏరియా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు, కార్యదర్శి బ్రహ్మం, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి తదితరులు మాట్లాడారు.ప్రస్తుతం కార్మిక వర్గంపై దాడులు పెరిగాయని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించివేస్తున్నాయని వారు విమర్శించారు. పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సెస్ నిధులతో సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయాలని కోరారు. మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు.

# శివ స్మరణతో దద్దరిల్లిన నిత్యపూజయ్య కోన

## పెరిగిన హుండీ ఆదాయం



ప్రజాభూమి, సిద్ధవటం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు సమర్పించిన కానుకలు సోమవారం హుండీ లెక్కింపు చేపట్టగా 14, 96,073 రూ ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ ఇన్చార్జి ఈ వో శ్రీధర్ తెలిపారు. సిద్ధవటం మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య కోనలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్ర, శని, ఆది మూడు రోజులు పాటు భక్తులు వేసిన కానుకలు హుండీ లెక్కింపు సోమవారం నిత్య పూజ కోన లో చేపట్టామని అన్ని శాఖల అధికారులు పోలీసుల సహకారంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు, సి ఎఫ్ ఓ, కిరణ్ కుమార్ రెడ్డి, ఏఆర్ పోలీసులు, సిద్ధవటం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

## -పవణ్ కళ్యాణ్ ని కలసిన అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం

జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 15న ప్రారంభమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమ సన్నాహకాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ నాయకులు గాదిరెడ్డి అమ్ములు, సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిద శంకర్ కూడా పాల్గొన్నారు. అనంతరం అతికారి క్రిష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఒక యజ్ఞంలా నిర్వహిస్తామని తెలిపారు. జనసేన పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరియు ప్రతి కార్యకర్తకు అండగా ఉండటానికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. పార్టీ అధ్యక్షుల సూచనల మేరకు ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ గారు స్వయంగా మొదటి సభ్యత్వాన్ని స్వీకరించి, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తన వంతుగా రూ. 2 కోట్ల విరాళాన్ని ప్రకటించి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలు గొప్ప మహానీయుడు



ప్రజాభూమి, కడప:

విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరా యలు నేటి పాలకులకు ఆదర్శప్రాయుడని టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు అన్నారు. సోమవారం శ్రీకృష్ణదే వరాయలు జయంతిని పురస్కరించుకుని కడప నగరంలోని కృష్ణా సర్కిల్ వద్ద జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమను రతనాలసీమగా ఖ్యాతినార్జించేలా పాలన సాగించిన ధీరుడిగా, గొప్ప మహానీయుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. మనమందరం శ్రీకృష్ణదేవరాయల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు మురికిపాటి సునీత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్యను పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని విజయ హోమ్స్ సమీపంలో ఉన్న సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్యను సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామ ర్శించారు. ఈ సందర్భంగా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వరయ్యను ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రభు త్వ డాక్టర్లకు అవగాహన సదస్సు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు




ప్రజాభూమి, కడప సిటీ:

సోమవారం జిల్లా వైద్య, ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ కే నా గరాజుఆధ్వర్యంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము లోనికాన్ఫరెన్స్ హాల్ నందు డి ప్యూటీ డి.ఎం.హెచ్.వో. పి హె చ్సీ వైద్యాధికారులకు హైరిస్క్ గర్భిణీల ట్రాకింగ్, మేనేజ్మెంట్ పై మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ, గతంలో సిజరిన్ సెక్షన్ జరిగిన గర్భవతులు,గుండె వ్యాధులు ఉన్న గర్భిణీలు,క్షయ వ్యాధిఉ న్న గర్భిణీలు,హెచ్ఐవి ఉన్నగ ర్భిణీలు,బ్రూణ కదలికలు తగ్గి నగర్భిణీలు,హెపటైటిస్-బి పా జిటివ్ ఉన్న గర్భిణీలు, మూ త్రపిండ వ్యాధులు కలిగి ఉన్న గర్భిణీలు,కాటికోస్టిరైడ్స్ వాడ కానికివ్యతిరేక సూచనలు,మ తృ మరణాలు జరగకుండా చూడాలని ఈ అంశాలపై ట్రై నింగ్ ప్రోగ్రాంలో ఈ అంశాలను చర్చించి బెటర్ సర్వీసెస్ అందించాలని డాక్టర్ కే నాగ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమినైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్,డిప్యూటీ డి ఎం హెచ్ వో లు,డాక్టర్స్, డిప్యూ టీ డెమో ఆర్. ప్రసన్న లత,క మ్యూనిటీ హెల్త్ అధికారి ము న్రెడ్డి,డి.పి.హెచ్.ఎన్.ఓ. శాంతిలత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 17 ఫిబ్రవరి 2025

# పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులచే అన్నదాన కార్యక్రమం

## సూపర్ స్నేహితుల మిత్రబృందం ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నప్రసాదాలు పంపిణీ

## రథోత్సవం సందర్భంగా పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల... పూర్వ విద్యార్థులచే అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలో 13 రోజులు పాటు "మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు" అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా రథోత్సవం రోజున సోమవారం ఉదయం "సూపర్ స్నేహితుల మిత్రబృందం" ఆధ్వర్యంలో భక్తులకు భారీ సంఖ్యలో అన్నప్రసాదాలు పంపిణీ చేయడం జరిగినది. స్థానిక పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1982-83 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులందరు "సూపర్ స్నేహితుల మిత్రబృందం" అనే గ్రూపుగా ఏర్పడి గత 16 ఏళ్ల నుంచి శ్రీకాళహస్తీశ్వరా స్వామి-అమ్మవార్ల రథోత్సవం రోజున భక్తిశ్రద్ధలతో భక్తులకు అన్న ప్రసాదాలు



పంపిణీ చేస్తున్నామని ఛైర్మన్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. నేడు సుమారుగా 2000 మందికి పైబడే రకరాల అన్న ప్రసాదాలు వితరణ చేశామన్నారు. మరియు తమ మిత్రబృందంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు మరియు శుభకార్యక్రమాలు జరిగిన కలిసికట్టుగా ఉంటూ వారికి మేమున్నాం అంటూ భరోసాగా నిలబడుతున్నామన్నారు. ప్రజలకు సేవ, సాయం చేయాలనే ఉద్దేశంతో తామంతా ఒక కమిటీగా ఏర్పడ్డామని తెలిపారు. అనంతరం అందరూ కలసి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకుని వేదపండితుల ఆశీర్వాదం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ స్నేహితుల మిత్రబృందం ప్రెసిడెంట్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొట్లూలారు రవిచంద్ర, మమత, వైస్ ప్రెసిడెంట్లు ఎస్ ఎస్ రాఘవన్, అరుణ, ఎస్ మణి, పముజుల అమృతమ్మ, కార్యదర్శులు డీ అరవిందమ్మ, షేక్ అబ్దుల్ జబ్బర్, షేక్ జిలానీ, రెడ్డిపల్లి ప్రసాద్, చిర్రి గోపాల్, ట్రెజరర్ పట్టెం సురేష్, ఉచ్చురు హిందూ, సభ్యులు దామలచెరువు గిరిజేశ్వరి, షేక్ అక్బర్ భాషా, ఎస్ రమణ, దాసు గారి పార్వతి, ఎన్ వెంకటేశన్, అత్తిరాల భాస్కర్, ఈశ్వరమ్మ, మోటుపాళ్యం శేఖర్, రాజేంద్ర, ఎ రవి, నీలవర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటపై సుడిదోమ ముప్పు -- రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి

## వ్యవసాయ శాఖ అధికారి కే షణ్ముగం

ప్రజా భూమి ప్రతినిధి

బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో వరి పంటపై సుడిదోమ తీవ్రంగా వ్యాపిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె. షణ్ముగం తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి తక్షణమే పంట రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుడిదోమ నివారణకు సూచించిన పురుగుమందులను సరైన మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు. ఒక ఎకరానికి పైమెట్రోజోన్ 50 శాతం నీటిలో కరుగే దాణా రూప మందు 120 గ్రాములు లేదా డైనట్రోఫీరాన్ 20 శాతం దాణా మందు 109 గ్రాములు లేదా పైమెట్రోజోన్ 45 శాతం ం డైనట్రోఫీరాన్ 15 శాతం మిశ్రమ దాణా మందు 133 గ్రాములు లేదా ట్రైఫ్లూమెజా పైరిమ్ 10 శాతం ద్రవరూప మందు 94 మిల్లీలీటర్లు -- ఈ మందుల్లో ఏదో ఒకదాన్ని వారం వ్యవధిలో ఒకసారి చొప్పున వరుసగా రెండు వారాలు పిచికారీ చేయాలని సూచించారు. సోమవారం నీర్పాక్ కోట, కాంపాలెం, కుక్కంబాకం గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించినప్పుడు సుడిదోమ ప్రభావం ఉన్నట్లు నిర్ధారించామని తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా వ్యవసాయ శాఖ సూచనలను పాటించి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె. షణ్ముగం విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ నారాయణరావు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



కాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్



నారాయణరావు కుటుంబ సమేతంగా పట్టణంలోని సుజుకి షోరూం నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పరమేశ్వరుని అమ్మ జ్ఞాన ప్రసూనాంబ ఆశీర్వాదాలు పొందాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు అనేకం చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సుజుకి రవి కుటుంబ సభ్యులు వారి మిత్రులు జనమాల గురవయ్య,పానగల్ మురళి, గుండాల బాబు, ధనంజయులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలని పాలచ్చూరు గ్రామస్తుల విజ్ఞప్తి

## - పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి హామీ



ప్రజా భూమి ప్రతినిధి :పెళ్లకూరు

ఏపీఐఐసి కోసం భూసేకరణ సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పాలచ్చూరు గ్రామస్తులు సోమవారం తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పెళ్లకూరు మండలం పాలచ్చూరు గ్రామ పరిధిలో గల తమ భూములను 2007 సంవత్సరంలో ఏపీఐఐసికి అప్పగించామని, ఆ సమయంలో అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ తమకు 0.25 సెంట్ల గృహస్థలం మరియు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు వివరించారు. అయితే ఇంతకాలం గడిచినా ఆ హామీలు అమలు కాలేదని, తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు ఎంపీకి మొరపెట్టుకున్నారు. గ్రామస్తుల సమస్యలను సావధానంగా విన్న ఎంపీ గురుమూర్తి, సంబంధిత అధికారులతో ఈ విషయాన్ని చర్చించి హామీల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

# యూటీఎఫ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన స్వామి అమ్మవార్ల రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తుల ఆకలి, దప్పికను తీర్చడం ఆనందంగా ఉందని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మోహన్ బాబు తెలిపారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రథోత్సవం నాడు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వయ్యాల మధు, డివిజనల్ కన్వీనర్ వెంకట కృష్ణయ్య, జిల్లా కార్యదర్శులు హేమాంబరధర రావు, వై విజయశ్రీ, రాష్ట్ర కౌన్సిలర్ ప్రభావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కే ఎస్ బి సూర్య ప్రకాష్, జి శ్రీనివాసులు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హర హర..... మహాదేవ....శంభో శంకరా

## శివనామస్మరణలతో మారుమోగిన శైవ క్షేత్రాలు - భక్తులతో కిటకటలాడిన శివాలయాలు.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హర హర మహాదేవ ....శంభో శంకరా.... ఓం నమఃశ్శివాయ శివనామస్మరణలతో శివాలయాలు మారుమోగాయి. ఆదివారం సి రామాపురం సమీపంలో ఉన్న శ్రీ బ్రహ్మర్షి గురుజీ ఆశ్రమం, రాయల చెరువు కట్ట కింద ఉన్న శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి అనుపల్లి సమీపంలో ఉన్న జన్నపల శివాలయం, బుగ్గ మల్లేశ్వర స్వామి, పార కాలవ సమీపంలోని నవ జ్యోతి పీఠం శివాలయాలలో మహాశివరాత్రి ఉత్సవాలు శోభయమానంగా, శాస్త్రుక్తంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జామున 4 గంటలకు సుప్రభాత, రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి అనంతరం శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి సిద్ధ పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు లింగోద్భవ దర్శనం కల్పించారు. శివాలయాలు భక్తులతో కిటకటలాడాయి. ఉదయం 11 గంటలకు ఆలయ కళ్యాణ మండపంలో శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం 5గంటలకు శ్రీ భవాని జలకంటేశ్వర స్వామివార్లకు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో సాంప్రదాయ దుస్తులతో దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో భరతనాట్యం, హరికథ కాలక్షేపాలు, 8 గంటలకు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర నాటికల మండల వారిచే ద్రౌపది మాన సంరక్షణ అనే పౌరాణిక నాటకం ప్రదర్శించారు.శివాలయాల వద్ద ఎస్సై భక్తవత్సలం పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

# గుడిమల్లం కొండ చుట్టూ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం దేవస్థానం నందు మంగళవారం ఉదయం 8:00 గంటలకు పరశు రామేశ్వరస్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ కార్యక్రమం లిలిగుడిమల్లం, మిట్టమీదకండ్రిగ, పెనుమల్లం, పాపనాయుడుపేట, మర్రిమంద, విక్రుతమల, గోవిందవరం, (12:00గంటలకు అన్నదాన కార్యక్రమం గోవిందవరం )మునగలపాలెం, మూలకండ్రిగ, వీణ పుత్తూరు, రాజులకండ్రిగ, పాయలు సెంటర్, చెల్లూరు, గుండ్లకండ్రిగ, మీదుగా గుడిమల్లం చేరును అని ఏర్పేడు మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, దేవస్థానం చైర్మన్ గిరినాయుడు తెలిపారు . కావున తెలుగుదేశం పార్టీ ఏ కూటమి నాయకులు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు కొండచుట్టు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాగారం అనంతరం నిర్వహించే "పవిత్ర లింగోద్భవ దర్శనం"

## శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు స్వామివారికి ప్రత్యేక పూజలు, మహాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ సేవలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆధ్యాత్మికతతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అభివృద్ధి మార్గంలో దూసుకెళ్లాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత ప్రగతి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మహాశివరాత్రి జాగారం అనంతరం జరిగిన లింగోద్భవ దర్శనం సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.

# అత్యంత వైభవంగా రథోత్సవం

## శ్రీకాళహస్తి పట్టణం శివనామ స్మరణతో మారుమోగింది

## ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్





లక్షలాది మంది భక్తుల శివనామ స్మరణల మధ్య, నా ధర్మపత్నితో కలిసి రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులమయ్యాము. మన పుణ్యక్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను విశేషంగా పర్యవేక్షిస్తున్నాము. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం. రాష్ట్ర ఉ పాధ్యక్షులు కోలా ఆనంద్ బిజెపి నాయకులు టిడిపి నాయకులు ఆలయ అధికారులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీ కాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్ల రథోత్సవం నందర్భంగా భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో నగరి వీధిలో శివయ్య భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొంతకాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే ఈరోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం నాడు వేలాదిమంది శివయ్య భక్తులకు దాహార్తి తీర్చేందుకు వీరికి భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇలాంటి మరెన్నో సేవలు భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లారి బత్తినయ్య, కండ్రిగ ఉమా, కళ్యాణి, మ్యాగీ క్లారా, ప్రమీలమ్మ, తరుణ్, జస్వంత్ పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి, ఆకాంక్షలు, ఆశయాల కోసం ఈ2026-27 బడ్జెట్ 3.32 కోట్లు:ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లే విధంగా2026-27 సంవత్సర బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. నాయుడుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అటు అభివృద్ధి పథంలో ఇటు సంక్షేమం సమపాళ్లలో చేసుకుంటూ డబుల్ ఇంజన్ సర్కార్ లా ముందుకు దూసుకుని వెళ్తుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుండి2024 వరకు 2.79 లక్షల కోట్లు మాత్రమే బడ్జెట్ ప్రవేశపెట్టారని, కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 3.32 లక్షల కోట్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని బలోపేతం చేస్తూ, రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తీసుకొని వస్తూ, అన్ని రంగాల అభివృద్ధి కోసం ఈ బడ్జెట్ అని, గత ప్రభుత్వ హయాంలో సంక్షేమం కోసం అని చెప్పి అప్పులు చేశారని, కానీ కూటమి ప్రభుత్వం సంపద సృష్టించి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేసే విధంగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలకు కూడా బడ్జెట్ రూపొందించడం జరిగిందని, మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పిల్లలకు యూనిఫామ్, బుక్స్, బ్యాగులు, ఒక క్లాస్ ఒక టీచర్ అని అప్ గ్రేడ్ చేస్తూ, 3,4,5 తరగతులకు ఒకే టీచర్ ఉన్న పాఠశాలలను ఒక తరగతికి ఒకే టీచర్ అంటూ విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. రెవెన్యూ, విద్యా, ఇన్ఫ్రా స్ట్రక్చర్, ఆరోగ్యం, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, మొదలగు అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్న మాటకే నిదర్శనం ఈ సంఘటన

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట





తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో వెలసి ఉన్న రాతి వినాయక శివ నందీశ్వర లకు శివరాత్రి పర్వదినాన పూజలు నిర్వహించారు, ఈ విగ్రహాలు అత్యంత మహిమోన్నతమైనవి పూర్వం రెండు మూడు వందల సంవత్సరాల నుంచే ఈ విగ్రహాలు ఉన్నాయని సూళ్లూరుపేట పట్టణాన్ని శుభగిరి పురం అని పిలిచేవారు, కాలంగి నదికి దగ్గరగా ఉన్నందువలన ఆ ప్రాంతంలో వ్యవసాయదారులు వ్యవసాయం చేసుకునే వారు రైతులంతా వ్యవసాయ పనులు ప్రారంభించేటప్పుడు ఈ రాతి శివయ్య విగ్రహం దగ్గరకు వచ్చి పూజలు చేసి ఆపై వ్యవసాయ పనులు ప్రారంభించే వారు, ఈ విగ్రహాలు ఎర్రమట్టి బండ రాతితో చెక్కి ఉండడం విశేషం ఈ విగ్రహాలను ఎర్ర మట్టి రాతితో చెక్కబడడంతో ఈ విగ్రహాలను రాతి శివయ్య విజ్ఞేశ్వర్లుగా పిలిచేవారు అంతేకాకుండా ఆ ప్రాంతాన్ని రాతి శివయ్య కూడలి అని పిలిచేవారు. శుభగిరి పురం దినదినాభివృద్ధి చెందుతూ సూళ్లూరుపేటగా మారిన తరుణంలో నాలుగు వీధుల మధ్య ఉన్నటువంటి ఈ విగ్రహాలను ఆ వీధులకు ఆగ్నేయం మూలంగా ఆనాటి అధికారులు ప్రతిష్టింపజేశారు, 200 సంవత్సరాల నుంచి పూజలు అందుకుంటు అంతటి చరిత్ర గల విగ్రహాలను వీధికి అడ్డంగా ఉన్నాయని అధికారి కానీ అధికారి ఎంక్రోచ్మెంట్ పేరుతో అత్యుత్సాహము చూపించి సూళ్లూరుపేట ఏర్పడక ముందు నుంచి ఉన్నటువంటి చరిత్ర ఆత్మకుమైన ఆ విగ్రహాలను రాత్రికి రాత్రి 100 కిలోమీటర్ల అవతల ఎవరికీ తెలియకుండా పడేయడం జరిగింది కొంతకాలం తర్వాత కొందరి భక్తులకు ఆ విగ్రహాలు కంటపడి అవి మరల మునుపటి రోజులలో ఏ ప్రదేశంలో అయితే ప్రతిష్టింపబడి ఉన్నాయో అక్కడే ప్రతిష్టింపబడడం జరిగింది ఈ శివరాత్రి పర్వదినాన ఆ దేవదేవునికి అత్యంత వైభవముగా పూజలు జరిగాయి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ విగ్రహాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నమ్మిన భక్తుల కొంగుబంగారమై మహిమలు చూపుతున్నారని భక్తులు విశ్వాసంగా నమ్ముతారు.

# శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చక్రస్నానం..

## -- ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సోమవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు.ఇందులో భాగంగా ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 నుండి 9.55 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.55 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. కంకణ బట్టార్ శ్రీ బాలాజీ రంగాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపనిషత్తులు , దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. లోకం క్షేమార్థం.. తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై -- లోకం క్షేమంగా ఉండడానికి , భక్తులు సుఖశాంతులతో ఉండడానికి -- చక్రస్నానం నిర్వహించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకుంటారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలుముగిశాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధన శేఖర్, ముని శంకర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష

**మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా 10.30 గంటల పాటు శ్రీవారి ఆలయం మూసివేత -అదేరోజున కుమార ధార తీర్థ ముక్కోటి**

ప్రజాభూమి ప్రతినిధి ,తిరుమల:

ఫిబ్రవరి 26 నుండి మార్చి 02వ తేదీ వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి పద్మావతి అతిథి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెప్పోత్సవాలకు భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:

- 23వ తేది తెప్పల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ట్రైల్ రన్. - పుష్కరిణీలో పుష్కలంగా నీరు ఉండేలా చర్యలు. - పుష్కరిణీ, తెప్పలకు ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణ. - వరహా స్వామి ఆలయం, నాలుగు మాడ వీధుల్లో పందిళ్ల ఏర్పాటు. - భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు.

- ఫిబ్రవరి 20 నుండి మార్చి 5వ తేది వరకు పుష్కరిణీ స్నానానికి భక్తులను అనుమతించరు.

- ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో అవసరమైన సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు. పుష్కరిణీలో అందుబాటులో గజ ఈతగాళ్లు. - తెప్పోత్సవాలు ప్రాశస్త్యం భక్తులకు తెలిసేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఏర్పాట్లు. - తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు. అనంతరం అదనపు ఈవో మార్చి 3న జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటిపై సమీక్షించారు.

కుమార ధార ముక్కోటి సమీక్ష సమావేశంలో ముఖ్యాంశాలు:

- మార్చి 3న ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు.- చంద్ర గ్రహణం కారణంగా ఉదయం 9 గంటల పైన భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ ఉండదు.- తదనుగుణంగా భక్తులు తమ ప్రణాళికలను రూపొందించుకుని తిరుమలకు రావాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి. అనంతరం అదనపు ఈవో చంద్ర గ్రహణం రోజున చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:- మార్చి 3న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత. (మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 వరకు చంద్ర గ్రహణం.)- వైకుంఠం క్యూ కాంప్లెక్స్, రామ్ భగీచా, సీఆర్వోల వద్ద భక్తులకు దాదాపు 40 వేల పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు.- ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు.- చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు.- వీటితో పాటు ఆరోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్ఆర్ఐ దర్శనాలు రద్దు.ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ సోమన్నారాయణ, సువర్ణమ్మ, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మే నెల దర్శన కోటా విడుదల వివరాలు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

2026 మే నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

వర్చువల్ సేవల కోటా విడుదల

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల

అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

శ్రీవాణి దర్శన కోటా విడుదల

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

27న శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటా విడుదల

ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటాను 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# భక్తురాలి మృతిపై అసత్య ప్రచారాలను నమ్మకండి...!

## ఆలయ ఈవో బాపిరెడ్డి..!



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో ఒక మహిళా భక్తురాలు మరణించిన ఘటనపై సోషల్ మీడియా మరియు కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తలను ఆలయ అధికారులు ఖండించారు. ఈ మేరకు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వాస్తవాలను వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం 1గంట సమయంలో ఆలయం వెలుపల ఉన్న రాజగోపురం వద్ద ఒక గుర్తు తెలియని మహిళ అస్వస్థతకు గురై స్పృహ తప్పి పడిపోయారని... భక్తుల సమాచారం మేరకు వెంటనే ఆలయ సిబ్బంది మెడికల్ క్యాంప్ ద్వారా ఆమెకు ప్రథమ చికిత్స అందించారన్నారు. అనంతరం 108 అంబులెన్సులో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా, ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారన్నారు. విచారణలో ఆమె చిట్టమూరు మండలానికి చెందిన కన్నెబోయిన రాజేంద్ర బార్య మణెమ్మ అని తెలిసిందన్నారు. క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండటం వల్లే ఆమె మరణించారనే వార్తల్లో వాస్తవం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఆమె ఆలయం వెలుపల అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల కోసం మెరుగైన ఏర్పాట్లు చేశామని, మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ దాదాపు 30 నిమిషాల లోపే దర్శనం కల్పించామని పేర్కొన్నారు. దేవస్థానంపై జరుగుతున్న ఇటువంటి అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# నాయుడుపేటలో మున్సిపల్ కార్మికుల ధర్నా

## లిబడ్జెట్ లో మున్సిపల్ కార్మికులకు అన్యాయం జరిగింది :ఏఐటియు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి చంగయ్య మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి గాను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంకెలపరంగా గొప్పగా కనిపించినప్పటికీ మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల ఆశలను పూర్తిగా నిరాశపరిచిందని విమర్శించారు 12వ పిఆర్సి అమలు జీతాల పెంపు, కనీస వేతనం ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాలపై బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్కీం వర్కర్లు ఇంకా అస్తితలోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాల పరిశుభ్రత కోసం ప్రాణాలను పడంగా పెట్టి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం భద్రత శాశ్వత నియామకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని అన్నారు. 2026 27 బడ్జెట్లో 12వ పిఆర్సి కనీస వేతనం 26,000 పై స్పష్టత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఔట్సోర్సింగ్ రథోచేసి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక నిదుర కేటాయించాలని కోరారు.




# ఏకవీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు

## లింగోద్భావ పూజలో పొట్టెత్తిన శివ భక్తులు



ప్రజా భూమి ప్రతినిధి , తిరుపతి రూరల్

ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి లింగోద్భ సమయంలో జరిగిన అభిషేక ఉత్సవంలో అనేకమంది భక్తులు పాల్గొనడంతో ఆ ప్రాంతం సోమనామస్మరణతో మారుమ్రోగింది .తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు సమయపాన మహాశివరాత్రి పర్వతము సందర్భంగా ఏకవీరసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ప్రతాప్ స్వామి. ఉదయం గణపతి పూజ, కలశ, నవగ్రహ మండప స్థాపన గోపూజ



సిద్దేశ్వర స్వామి నైవేద్యం కార్యక్రమ నిర్వహించారు. సాయంత్రం ఎనిమిది గంటలకు శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భక్తుల జాగారం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అర్ధరాత్రి రెండు గంటలకు లింగోద్భవ సమయంలో మట్టి శివలింగానికి 135 రకాల ద్రవ్యములు, 108 కేజీల భస్మమ్మతో అభిషేకం నిర్వహించారు. ఆ సమయంలో అనేకమంది భక్తులు పాల్గొని అభిషేకాన్ని తిలకించారు. ఆ సందర్భంగా ఆ ప్రాంతం శివనామస్మరణతో మారుమ్రోగింది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాని కార్యక్రమం చేపట్టారు.

# రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నదానం




ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి సందర్భంగా జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుని రథోత్సవ కార్యక్రమం జరిగింది. రథోత్సవ కార్యక్రమానికి స్వామి అమ్మవారి భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతేకాకుండా భక్తులకు దాహార్తి తీర్చడానికి వాటర్ బాటిల్ కూడా అందించారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహణకు శ్రీకారం చుట్టుతున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు చెంచు రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాండవ్యపురం రఘురామిరెడ్డి, కందాటి ఈశ్వర్ రెడ్డి, మల్లెమాల ఎమ్మెస్ రెడ్డి, కడప రాజారెడ్డి, వయ్యాల సుందరరామిరెడ్డి, ఎండి బత్తిరెడ్డి, బియ్యపు గోవిందరెడ్డి, వయ్యాల చంద్రశేఖర్ రెడ్డి, బర్రి అమర్ నాథ్ రెడ్డి, పుల్లూరు గురునాథం రెడ్డి, జింగిల పాలెం భాస్కర్ రెడ్డి, నాగోలు కిరణ్ రెడ్డి, నిడిగింటి కృష్ణగిరి రెడ్డి, నెల్లూరు పెద్దారెడ్డి, దూడల సుబ్బరామిరెడ్డి, పాగాలి దశరథరామి రెడ్డి, వేనాటి సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, ముని రెడ్డి, మహేందర్ నాథ్ రెడ్డి, రఘునాథరెడ్డి, రాజారెడ్డి, చంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో టీటీడీ బోర్డు

## మెంబర్ వైద్యం శాంతరాం



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు వైద్యం శాంతారాం దంపతులు శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు కొప్పర్ల నాగరాజు, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్ చే అన్నదానం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు

దానాలు అన్నింటిలో అన్నదానం గొప్పదని బీజేపీ రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్ తెలిపారు . మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి బాలుర ఉన్నత పాఠశాల 1986-87 పూర్వ విద్యార్థులు ఆదివారం అన్నదానం నిర్వహించారు . ఈ అన్నధాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాహా కోలా ఆనంద్, ఆయన సతిమణి కోలా విశాల పాల్గొని అన్నదానంను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఐక్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు . దీంతోపాటు పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర బడ్జెట్ లో "ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో ఎంఎస్ఎంఈ రంగానికి భారీ కేటాయింపులు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని, రాష్ట్ర ప్రతిష్టాత్మక పథకం "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త" ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇది వికసిత్ భారత్ ఏ2047 మరియు స్వర్ణాంధ్ర ఏ2047 దార్శనికతకు అనుగుణంగా రూపొందించబడిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసిందని ఆయన అన్నారు. ఏపీ -సీడీపీ పథకం క్రింద 200 కోట్ల వ్యయంతో 5 ఏళ్లలో 45 ఉమ్మడి సౌకర్య కేంద్రాల (జఖీజం) ఏర్పాటు చేయటం ద్వారా 1,688 కొత్త సంస్థలు ఆవిర్భవించనున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 15 పార్కులు అందుబాటులోకి రాగా, 82 పార్కులకు శంకుస్థాపన పూర్తిచేసి మౌలిక సదుపాయాల కల్పనా కార్యకలాపాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో కేంద్రప్రభుత్వ ఎంఎస్ ఈ -సీడీపీ పథకం కింద 60-80% గ్రాంట్ పొందేందుకు ప్రభుత్వం తన వాటాగా15-20% నిధులను భరిస్తోందని చెప్పారు.

**బడ్జెట్ 2026-27 కేటాయింపులు:**

క్లస్టర్ అభివృద్ధికి ?111.82 కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు 100.00 కోట్లు, ఎంఎస్ఎంఈ యూనిట్ల ప్రోత్సాహకాలకు 229.36 కోట్లు, ఎస్ సి పారిశ్రామికవేత్తలకు ?316.38 కోట్లు, ఎస్ టి పారిశ్రామికవేత్తలకు ?71.20 కోట్లు ప్రోత్సాహకాల కోసం కేటాయించటం జరిగిందన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఎంఎస్ఎంఈల ప్రమోషన్ కోసం ఈసారి ?84 కోట్లు అదనంగా కేటాయించబడ్డాయని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు రుణ భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ అమలులోకి వచ్చిందని, దీని కింద 95% వరకు రుణ గ్యారెంటీ లభిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా బడ్జెట్‌లో ?10.00 కోట్లు కేటాయించారని చెప్పారు. ఎంఎస్ఎంఈ లకు చెల్లింపులు వేగంగా జరిగేలా రాష్ట్రవ్యాప్త ు=వణూ మాండేట్‌ను ప్రభుత్వం జారీ చేయనుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2026 తో అనుసంధానంలో భాగంగా మూడు ప్రధాన వ్యూహాలతో ముందుకు వెళ్ళనున్నామని అన్నారు.

**1. ఈక్విటీ సపోర్ట్ (పెట్టుబడి సహాయం):**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ?10,000 కోట్ల ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ సహాయంతో రాష్ట్రంలో "ఏపీ ఛాంపియన్ ఎంఎస్ఎంఈ మిషన్" ప్రారంభించబడుతుందని, దీని కింద రాష్ట్రంలోని టాప్ 500 ఎంఎస్ఎంఈ లను గుర్తించి వాటిని అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తామని అన్నారు. 2. లిక్విడిటీ సపోర్ట్ (నగదు లభ్యత): ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఎంఎస్ఎంఈ లు తాము సరఫరా చేసిన వస్తువులకు వెంటనే నగదు పొందే సదుపాయం కల్పిస్తారని, దీనిని జెమ్ పోర్టల్‌తో అనుసంధానిస్తారని తెలిపారు.

**3. ప్రొఫెషనల్ సపోర్ట్ (కార్పొరేట్ మిత్ర):**

ఐసిఏఐ , ఐసిఎస్ఐ వంటి సంస్థల సహకారంతో 'కార్పొరేట్ మిత్ర' అనే నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. వీరు జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (ఞ×జ), ఎంఎస్ఎంఈ పార్కులలో ఉండి చిన్న పరిశ్రమలకు నిబంధనల అమలులో (జశీఎజూశ్రీఱఅఎవ) తోడ్పడతారని చెప్పారు. హార్టికల్చర్ మరియు ఎగుమతి రంగం అభివృద్ధిలో భాగంగా కొబ్బరి, జీడిమామిడి, కోకో రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానాల్లో ఉందని, కొబ్బరి ప్రాసెసింగ్‌లో 1,000 కోట్లు, కోకోలో 400 కోట్ల పెట్టుబడి సామర్థ్యం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కొత్త పథకాల ద్వారా ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ బ్రాండ్‌లుగా మార్చనున్నామని తెలిపారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై సుంకం లేని దిగుమతి పరిమితిని 1% నుండి 3% కి పెంచడం వల్ల ఏపీలోని ఆక్వా రంగం మరింత ప్రపంచ స్థాయి పోటీని తట్టుకొని ముందుకు సాగుతుందని అన్నారు. "రాష్ట్రంలోని ప్రతి ఇంటిని ఒక పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే మా లక్ష్యంగా ఈ బడ్జెట్ కేటాయింపులు మన యువతను ఉద్యోగాల కోసం వెతికే వారి నుండి, ఉద్యోగాలు ఇచ్చే వారిగా మారుస్తాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

# ప్రభుత్వాసుపత్రి మౌలిక వసతులు మెరుగుపరచాలి

### - జనతా వారధి కార్యక్రమంలో పి.సుష్మ వినతి



ప్రజాభూమి, కడప సిటీ:

పులివెందుల నియోజకవర్గం వేంపల్లి ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ప్రవేశపెట్టిన "జనతా వారధి" కార్యక్రమం ద్వారా కలెక్టరేట్ ప్రజా పరిష్కార వేదికలో జిల్లా డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడుకు ఆమె వినతి పత్రం అందజేశారు. దాదాపు 50 వేల జనాభా కలిగిన వేంపల్లి పంచాయతీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో నిర్మాణాలు సగంలోనే నిలిచిపోవడం, డ్రైనేజీ సమస్యలు, ఆపరేషన్ థియేటర్‌కు సరైన విద్యుత్ లేకపోవడం, కాంపౌండ్ గోడ లేకపోవడం, ప్రాంగణంలో దుమ్ము సమస్య, పాత భవనాలు శిథిలావస్థలో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి మౌలిక వసతులు మెరుగుపరచాలని అధికారులను కోరగా, వారు సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమం




ప్రజాభూమి, చక్రాయపేట

ఆర్జీయూకేటి ఎన్ఎస్ఎస్ యూనిట్ 14 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. తిరుపతిరెడ్డి నేతృత్వంలో విద్యార్థి వాలంటీర్లు గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరు దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్‌లను క్రమబద్ధీకరించారు. వృద్ధులు, చిన్నపిల్లలు సౌకర్యంగా దర్శనం చేసుకునేలా శ్రద్ధ వహించారు.



అదేవిధంగా తీర్థ ప్రసాదాల పంపిణీ, భోజన వడ్డింపు వంటి కార్యక్రమాల్లోనూ విద్యార్థులు సేవలందించారు. ఈ సందర్భంగా గండి క్షేత్రం అధికారులు విద్యార్థుల సేవలను ప్రశంసించారు. సామాజిక సేవలో ముందుండడం అభినందనీయమని పేర్కొన్నారు.

# సింగిరి కోన లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న సీఎం సతీమణి భువనేశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



తిరుపతి జిల్లా నారాయణవనం మండలంలోని సింగరి కోనలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విచ్చేసి సుదర్శన హోమంలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ ట్రస్ట్ సభ్యులు పి గిరిబాబు ఆలయ మర్యాదలతో మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకుల వేదమంత్రాలు తో స్వాగతం పలికారు. అనంతరం గోశాల, నిత్యఅన్నదాన సత్రం, నక్షత్ర వనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి: ఏర్పేడు

ముందుగా గుడిమల్లం దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహా యాదవ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గున్నేరీ కిషోర్ రెడ్డి , కూనాటి రమణయ్య యాదవ్,సాయి యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ రాకేష్ ముదిరాజ్ రమేష్ ప్రసాద్ చంద్ర రాయల్ మల్లీ యాదవ్ సుధాకర్ యాదవ్ గోపి యాదవ్ సుధీర్ నాగరాజు రెడ్డి దేవా యాదవ్ హరీష్ జిపి యాదవ్ ముని రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

తిరుపతి ఎల్ ఎస్ నగర్ లో ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి మహాశివ రాత్రి ఉత్సవాలు సందర్భముగా సోమవారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాట్లు గావించిరి.అనంతరం ఆలయంలో






శివపార్వతులకు వైభవోపేతంగా కళ్యాణం మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లు ఏ. జంగారెడ్డి,ఏ.ఉమాపతి రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ లీలా ప్రకాశ్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి,ఉమామహేశ్వరరావు, అభిరామ్, మోహన్,బాలయ్య తో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో లింగోద్భవ పూజలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో వెలసిన సుమారు 90 ఏళ్ల చరిత్ర గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం (మఠం)లో మహాశివరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించామని ఆలయ అర్చకులు దుర్భాక వెంకట నరసయ్య తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భవ పూజలను వైభవంగా నిర్వహించారు. నిషితకాలంలో అర్ధరాత్రి 12 గంటలకు





లింగోద్భవ ఘడియలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రసాద్ శర్మ స్వామివారికి సమర్పించే సుగంధ ద్రవ్యాలు, పూజా విధానాల విశేషాలను భక్తులకు వివరించారు. అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉత్సవాల అనంతరం వేంపల్లె పట్టణ పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. మహాశివరాత్రి రోజున నిషితకాలంలో శివారాధన చేయడం అత్యంత శ్రేయస్కరమని అర్చకులు తెలిపారు. ఈ సమయంలో పరమశివుడు లింగరూపంలో భూలోకంలో ప్రత్యక్షమైనట్లు పురాణాలలో పేర్కొనబడిందన్నారు. అందుకే అన్ని శివాలయాల్లో లింగోద్భవ పూజను అత్యంత పవిత్రంగా నిర్వహిస్తారని వివరించారు. పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

# ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలు

ప్రజాభూమి, కడప సిటీ:



తెలుగు సాహిత్యం, కళల పురోగతికి ప్రతీకగా నిలిచిన శ్రీ కృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలు డా.దాసరి రవిశంకర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల సాహిత్యం మన సంస్కృతికి ప్రతీక. ఆయన కృషిని యువత తరాల వరకు కొనసాగించాలి అని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సేవలు చేశారు. దేవాలయాలు, చెరువులు, గోపురాలు నిర్మించడమే కాక, బడుగు వర్గాల హితమే ఆయన ముఖ్య ఉద్దేశ్యం. ఆయన గొప్పతనాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మధుసూదన్, సుదర్శన్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ ఉత్సవంలో కళ్యాణ వెంకన్న

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



తిరుపతి జిల్లా మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి శ్రావణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో స మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ మాడవీధులలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోనాల కోసమే లడ్డూపై దుష్ప్రచారం

### -కూటమి ప్రభుత్వ తీరుపై చెల్లుబోయిన ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:

రాష్ట్రంలోని హరిభక్తులను మానసిక క్షోభకు గురిచేస్తూ, నిత్యం ఏదో ఒక అసత్యాన్ని ప్రచారం చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న చంద్రబాబు తీరును మాజీ మంత్రి ఆక్షేపించారు. శ్రీవారి ప్రసాదాన్ని వేలెత్తి చూపిన చంద్రబాబు తీరుతో, తిరిగి నాలుగు వేళ్లు ఆయన తప్పులనే చూపిస్తున్నాయని స్పష్టం చేశారు. గతంలో ఎన్టీఆర్ గారిపై దుష్ప్రచారం చేసినట్లే, ఇప్పుడు వైయస్ జగన్‌ను కూడా ప్రజల నుంచి దూరం చేసేందుకు భగవంతుడిని కూడా వాడుకుంటున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు, పంది కొవ్వు అవశేషాలు లేవని ఎన్‌డిఆర్ఐ, ఎన్‌డిడిబి ల్యాబ్‌లతో పాటు సుప్రీంకోర్టు నియమించిన 'సిట్' కూడా తన ఛార్జిషీట్‌లో స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 'నిజం బయటపడిన తర్వాత బాధ్యత గల ముఖ్యమంత్రిగా భక్తులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి.. ఇప్పుడు లడ్డూలో బాత్రూమ్ క్లీనింగ్ కెమికల్స్ కలిపారంటూ మరిన్ని అపవిత్ర మాటలు మాట్లాడటం చంద్రబాబు బరితెగింపునకు నిదర్శనం' అని ధ్వజమెత్తారు. భగవంతుడి మీద వేసిన ఈ నింద నుండి చంద్రబాబు తప్పించుకోలేరని, తప్పుడు ప్రచారంతో భక్తులను భయపెట్టే మీ ఆశలు నెరవేరవని హెచ్చరించారు. ప్రెస్‌మీట్‌లో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఇంకా ఏమన్నారంటే..

**పాంప్లెంట్ల పంపిణీతో మరింత దిగజారారు:** చంద్రబాబునాయుడుగారి రాజకీయ ప్రస్థానమంతా ఒక్కో ఎన్నికలకు ఒక్కో విధానాన్ని పాటించడం అలవాటు. గతంలో కులాలను, ప్రాంతాలను అడ్డం పెట్టుకున్న ఆయన, ఇప్పుడు మతపరమైన అంశాలను చిత్రీకరించడం ద్వారా లాభపడాలని చూస్తున్నారు. ఆయనకు తోడు డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కూడా తోడై భక్తుల విశ్వాసాలను దెబ్బ తీస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిన్న (ఆదివారం) పిఠాపురంలో తిరుపతి లడ్డూ కల్తీపై వారు చేసిన ప్రచారమే ఇందుకు నిదర్శనం. వారు పంచిన పాంప్లెంట్లు చూస్తే.. భక్తుల విశ్వాసాలను దెబ్బ తీయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్న విధానం స్పష్టమవుతోంది.

**తిడితే జైలు. కొడితే బెయిలు:** సాధారణంగా ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ప్రజల శాంతియుత జీవనానికి కృషి చేయాలి. కానీ, ఇక్కడ దురదృష్టవశాత్తు ప్రభుత్వమే ప్రజల్లో అశాంతిని రేకెత్తిస్తోంది. గుంటూరులో ఫ్లెక్సీని ప్రశ్నించినందుకు అంబటి రాంబాబుగారి ఇంటిపై దాడి చేశారు. రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని రక్షిస్తానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ 'తిడితే సెంట్రల్ జైలు. కొడితే బెయిలు' అనే కొత్త చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. అధికారం మాకు మాత్రమే అండగా ఉండాలి తప్ప మిగిలిన పౌరులకు చట్టాలు వర్తించవు అన్న రీతిలో వ్యవహరిస్తూ అధికార పార్టీ నేతలు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. నెయ్యి సేకరణ విధానం 2014--19 మధ్య ఎలా ఉందో, 2019--24 మధ్య కూడా అలాగే ఉంది. మీ హెరిటేజ్ డెయిరీ ఎవరితో కలిసి వ్యాపారం చేసిందో..ఆ వాస్తవాలన్నీ బయట పడ్డంతో దాన్నుంచి తప్పుకోవడానికి ఇంకా పది తప్పులు చేస్తున్నారు. హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్ డెయిరీకి సంబంధించిన డేటా ఎందుకు తొలగించారో.. చంద్రబాబు సమాధానం చెప్పాలని చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తేల్చి చెప్పారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం 17 ఫిబ్రవరి 2025

# విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్ -పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఆంధ్రప్రదేశ్ 2026- 2027 వార్షిక బడ్జెట్ ను శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని, మొత్తం బడ్జెట్ రూ.3,32,205 కోట్లు ప్రవేశపెడితే దానిలో విద్యారంగానికి కేవలం 10.5% మాత్రమే కేటాయించారని, ఈ నిధులు విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి, ప్రభుత్వ విద్య బలోపేతానికి ఏమాత్రం సరిపోవని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా అధ్యక్షుడు బాబావలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించని నిధులపై విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి, ప్రభుత్వ విద్యాభివృద్ధికి 30% నిధులు కేటాయించాలని, అయితే కూటమి ప్రభుత్వం 10.5% మాత్రమే నిధులు కేటాయించిందని, గత బడ్జెట్ కన్నా తక్కువ నిధులు మంజూరు చేయడం తగదన్నారు. పాఠశాల విద్యారంగానికి రూ.32,308 కోట్లు కేటాయించారని, ఈ బడ్జెట్ లో గత ప్రభుత్వ హయాంలో మూతపడిన పాఠశాలలు పునఃప్రారంభానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 80 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, వీరందరికీ తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల ఇస్తే రూ.12000 కోట్ల అవసరం ఉంటుందని, బడ్జెట్ లో రూ.9,668 కోట్లు మాత్రమే కేటాయించారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు అనేక సమస్యలతో ఉన్నాయని, విశ్వవిద్యాలయాల్లో 4200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ వంటి పోస్టులు ఖాళీలు ఉండగా ఉన్నత విద్యకు రూ.2567 కోట్లు మాత్రమే కేటాయించారని, మొత్తం బడ్జెట్ లో 0.77 శాతం మాత్రమే నిధులు విద్యాశాఖకు కేటాయించారని, ఈ నిధులతో ఉన్నత విద్య మరింత కుంటుపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల గురించి ఈ బడ్జెట్ లో ఊసే లేదని అన్నారు. అసెంబ్లీ సమావేశం ముందు దాహంతో ఉన్నోడికి నోరు తడి చేసినట్లు కేవలం రూ.1200 కోట్లు విడుదల చేసి ఇంకా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రూ.5 వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, వాటి గురించి బడ్జెట్ లో ఏమాత్రం ప్రస్తావన లేదన్నారు. సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా, హాస్టల్ భవనాలు,మరమ్మతులకు బడ్జెట్ లో స్పష్టత లేదన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం కేటాయించిన నిధులు అంకెలు గారిడి తప్ప ఇవి ప్రభుత్వ విద్యా బలోపేతానికి ఏమాత్రం సరిపోవని పేర్కొన్నారు. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు కేశవ, ప్రసాద్, ముజాహిద్, అరవింద్, సంజయ్, హరీష్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివపార్వతుల బ్రహ్మరథోత్సవం

### -భక్తులతో కిక్కిరిసిన లేపాక్షి వీధులు - -అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్







ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి లో మహాశివరాత్రి పురస్కరించుకొని సోమవారం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం కన్నుల పండువగా జరిగింది. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం మూలవిరాట్ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఉత్సవ విగ్రహాలను ఆభరణాలు, పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గోవిందా గోవిందా అంటూ ఉత్సవ విగ్రహాలను మోసుకు వచ్చి రథంపై కూర్చోబెట్టారు. రథాన్ని ప్రత్యేక అలంకరణ సామాగ్రితో అలంకరించి రథసంప్రోక్షణ, రథాంగ హోమాలు నిర్వహించారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ రథాన్ని దేవాలయం నుండి నంది విగ్రహం వరకు లాగారు. అరటి పండ్లు, జీవనం, మిరియాలు, బొరుగులు రథం పైకి విసిరి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. లేపాక్షి దేవాలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో రథం ముందు మహిళలు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళ్లారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ లతోపాటు కూటమి నాయకులు, వైకాపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలి రావడంతో లేపాక్షి భక్తులతో కిటకిటలాడింది. రద్దీని దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. రథోత్సవం అనంతరం భక్తులకు వివిధ ప్రజా సంఘాలు, దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రసాద వినియోగం నిర్వహించారు. బ్రహ్మరథోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురం డి.ఎస్.పి మహేష్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ

### -ఆర్గానిక్ ఆహార పదార్థాల విక్రయాలకు ప్రత్యేక స్టాల్ --మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ వ్యాప్తంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెప్మా సిఓలకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. పట్టణ సమీపంలోని ఊటుకూరు వద్ద డ్వాక్రా మహిళలు ఆర్గానిక్ ఆహార పదార్థాలను తయారు చేసి వాటిని మార్కెటింగ్ చేస్తున్నారని, ఆ మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలతో పాటు స్థానికంగా మెప్మాలో కొంత మంది మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలను సోమవారం సిఓలు నాగేంద్ర, నబీ రసూల్ లు తీసుకొచ్చి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వివరించారు. వాటిని క్షుణ్ణంగా మున్సిపల్ కమిషనర్ పరిశీలన చేశారు. ఆహార పదార్థాలను సిద్ధం చేసిన విధానం, ప్యాకింగ్, మార్కెటింగ్ తదితర అంశాల గురించి సీఓ లతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ పురపాలక సంఘ వ్యాప్తంగా మెప్మా విభాగంలో ఎన్ని సంఘాలు ఉన్నాయి, ఆ సంఘాల పనితీరుతో పాటు ఏ సంఘం బాగా నడుస్తున్నదో గుర్తించాలని సిఓ లకు సూచించారు. ఆయా సంఘాల్లో కొంతమంది మహిళలను ఎంపిక చేయాలని, ఆ ఎంపిక చేసిన మహిళలకు ఆర్గానిక్ ఆహార పదార్థాల తయారీపై ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతో పాటు వారు చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటు కోసం అవసరమైన రుణాన్ని అందించడానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే చిరు తిండిలు తయారు చేస్తున్న మహిళల కోసం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయడానికి కోసం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే వారికి పురపాలక సంఘ నిధులతో ఒక గదిని నిర్మాణం చేసి ఇస్తామన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు తాను అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు. వెంటనే శిక్షణ కోసం ఆసక్తి గల మహిళలను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో మెప్మా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రాయల ఆశయాలను కొనసాగిద్దాం

### -ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషిచేసిన శ్రీకృష్ణదేవరాయల ఆశయాల సాధన కోసం కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయ జయంతి సందర్భంగా హిందూపురం పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర బాబు, బాలాజీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన అత్యంత ప్రసిద్ధ తుళువ రాజవంశపు చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆయన కాలంలో సామ్రాజ్యం కళలు, సాహిత్యం, సైనిక విస్తరణలో ఉన్నత స్థితికి చేరిందని తెలిపారు. సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా, తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ, స్వయంగా కవి, పండితుడు కావడం వల్ల ఆయనకు "ఆంధ్రభోజ" అనే బిరుదు దక్కిందన్నారు. తెలుగులో ఆముక్తమాల్యద (గోదాదేవి కథ) రచించారని, సంస్కృతంలో జాంబవతీ కళ్యాణం, మదాల సాచరితము వంటి గ్రంథాలు రచించారని పేర్కొన్నారు. రాయల ఆశయాల సాధన కోసం అందరూ ఐకమత్యంతో ముందుకు వెళదామని సూచించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 122వ సోమవారం అన్నప్రసాదం.

ప్రజాభూమి పుట్లూరు



పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 122వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పుట్లూరు మండలం, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో 122వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కోసం నిర్వహించబడిందఅఅ భక్తులు ప్రతి సోమవారం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కొందు శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో దాతలు ఆర్. ఓబులేశ్,పి.మద్దిలేటి రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎక్స్ కో-కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

## టీచర్ పి.రాజా రమేష్ పై చర్యలకు సిద్ధం!

ప్రజాభూమి, పుట్లూరు.

పి రాజా రమేష్ సెకండరీ గ్రేడ్ టీచర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల దోశలేడు గ్రామం పుట్లూరు మండలం లో విధులు నిర్వహిస్తున్నారు అయితే ఆయన 25.10 .2024 నుండి ఎటువంటి సెలవు లేకుండా తన విధులకు గైర్హాజరు అవుతున్నారని వీరి మీద ఉపవిద్య శాఖ అధికారి అనంతపురం వారు ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా ఇతనికి మేజర్ పెనాల్టీ కొరకు ఫైనల్ షో కేసు నోటీసు 24. 01.2026 న జారీ చేయడం జరిగినది. అయినప్పటికీ అతను అందుబాటులో లేకుండా పరారీలో ఉంటూ ఎటువంటి సంజయ్సాని కార్యాలయమునకు సమర్పించలేదని ఈ నేపథ్యంలో అతను పది రోజు లోపల అతని సంజాయిశీని కార్యాలయమునకు వచ్చి రిపోర్ట్ చేసుకోని పక్షంలో శాఖపరమైన క్రమశిక్షణ చర్యలో భాగంగా అతనిని ఉద్యోగం నుండి తొలగించుటకు తగు చర్యలు తీసుకొని పడునని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం ప్రసాద్ బాబు తెలియజేశారు.

## వైభవంగా చంద్రమౌళేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం రూరల్ మండల పరిధిలోని చౌళూరులో వెలసిన చంద్రమౌళేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రతియేటా తరహాలోనే ఈ ఏడాది కూడా దేవాలయంలో ఉత్సవాలు నిర్వహించారు. మూల విరాట్ చంద్రమౌళేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై చంద్రమౌళేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను మోసుకొచ్చి కూర్చోబెట్టారు. శంభో శివ, శంభో శివ అంటూ గ్రామ వీధుల గుండా రథోత్సవాన్ని నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు కార్మిక నాయకుడు రవికుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వినోద్ కుమార్, మారుతి రెడ్డి, షమీవుల్లా, శ్రీనివాసులు, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకూడదు

- నూతన కమిషనర్ జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎమ్మెల్యే దగ్గుపాటితో కమిషనర్ మర్యాదపూర్వక భేటీ
- పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నగరపాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకుండా పని చేయాలని నూతన కమిషనర్ జశ్వంత్ రావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఇటీవల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటితో ఆయన క్యాంప్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా నగరంలో ప్రజా సమస్యలపై చర్చించారు. టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల మీద ప్రత్యేకంగా ప్రస్తావించారు. నగరంలోని శివారు కాలనీలతో సహా అన్ని చోట్లా పారిశుద్ధ్యంపై మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. సిబ్బంది పని తీరు మీద ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నగరపాలక సంస్థలోని ఏ విభాగంలో కూడా అవినీతి అన్న ఆరోపణలు కూడా ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎక్కడా రాజీ పడవద్దని ఎమ్మెల్యే ఆదేశించారు.

# రివర్స్ పీ ఆర్ సీ ఇవ్వండి

### వై ఎస్ ఆర్ టీ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి

ప్రజాభూమి ఎన్ పి కుంట



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాల్సిన పీఆర్సీ ని,అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా, పీ ఆర్ సీ గడువు ముగిసి 3 సంవత్సరాలు అవుతున్నా, పట్టించుకోకుండా, గత ప్రభుత్వం రివర్స్ పీ ఆర్ సీ ఇచ్చిందంటూ, విమర్శలు చేస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయులను మభ్యపెడుతూ, గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన 23 శాతం ఫిట్మెంట్ ను రివర్స్ పీ ఆర్ సీ గా అభివర్ణిస్తున్న నేటి ప్రభుత్వం, ఎందుకు పీ ఆర్ సీ కమిటీ ఏర్పాటు చేయలేదు? ఎందుకు ఐ ఆర్ ప్రకటించలేదు తెల్పాలని వై ఎస్ ఆర్ టీ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిర్రపు గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీ ఏ లు ఇవ్వకుండా ఇవ్వాల్సిన 4 డీ ఏ లు పెండింగ్ లో పెట్టి , 5 సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే పీ ఆర్ సీ, ఐ ఆర్, ఇవ్వకుండా ప్రభుత్వం దాటివేత ధోరణి అవలంబిస్తోందని, ఈ సంవత్సరం బడ్జెట్ లో నైనా ఉద్యోగులకు న్యాయం చేకూరుస్తుందనుంటే, పీ ఆర్ సీ కి నిధులు కేటాయించకుండా ఆశలు అడియాశలు చేశారని విమర్శించారు. రాబోయే కాలంలో నైనా గత ప్రభుత్వం ఇచ్చిన రివర్స్ పీ ఆర్ సీ కి తక్కువ కాకుండా ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కిడ్నీ బాధితుడికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేసిన బలిజ సోదరులు

ప్రజాభూమి, ధర్మవరం




శ్రీ కృష్ణదేవరాయుల జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ ఎల్4 చెందిన మల్లికార్జున రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం సోదరులు సోమవారం మల్లికార్జున ను పరామర్శించారు. అనంతరం మల్లికార్జున కు వైద్య చికిత్సలు చేయించుకున్న రిపోర్టులను పరిశీలించారు. మల్లికార్జున కు వైద్య చికిత్సలకు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. గుండ్లపల్లి ధనుంజయ మల్లికార్జున కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందజేయగా, కేతిరెడ్డి కాలనీకి చెందిన పురుషోత్తం, రమణ రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంకు అఖిల్ మల్లికార్జున కు ప్రతినెల ఉచితంగా మందులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సోదరులు గుండ్లపల్లి ధనుంజయ, సంకు అఖిల్, అడ్డగిరి శ్యామ్, నర్సరీ పురుషోత్తం, పాకం రమణ, రిపోర్టర్ సురేష్, లిల్లీ భగవాన్, మురళి, ప్రసాద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -15వ ఆర్థిక సంఘం నిధులకు పనులను గుర్తించండి
### - ఇంజనీర్ల సమీక్ష సమావేశంలో కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడా కూడా నాణ్యత లోపించకుండా పరిశీలన చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్ లో మున్సిపల్ ఇంజనీర్లతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ అభివృద్ధి కోసం రూ. 92. 50 కోట్లు ప్రత్యేక నిధులను తీసుకురావడం జరిగిందని, ఈ నిధులతో ఇప్పటికే పట్టణంలో అభివృద్ధి పనులను ప్రారంభించామని, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి ఎక్కడా సైతం నాణ్యత లోపించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులను గుర్తించాలన్నారు. పట్టణంతో పాటు పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కాలనీలలో సిసి రోడ్లు, మురుగు కాలువలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అవసరం ఉన్న ప్రతిచోటా సిసి రోడ్లు, సిసి మురుగు కాలువలను నిర్మాణాలు చేసే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాణి, లోకేశ్వర్ రెడ్డి, ఏఈలు జనార్ధన్, రాజేంద్రలు పాల్గొన్నారు.



# పాలనలో ప్రక్రియలు, నిబంధనల్లో మరింత సరళీకరణ

**రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్ష**

**ఆర్టీజీఎస్‌లో బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులకు సీఎం అభినందన**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :
పాలనలో వివిధ ప్రక్రియలను, నిబంధనల్ని మరింత సరళీకరించేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

దీనిపై అధ్యయనం కోసం ఓ కమిటీ వేయాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం సమీక్షించారు. టెక్నాలజీ అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి అనుగుణంగా ప్రతీ ప్రభుత్వ శాఖ సన్నద్ధం కావాలని.. సులభతరమైన పౌర సేవల్ని అందించాలని సీఎం సూచించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా చెల్లింపులు ఇతర ప్రభుత్వ సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కోకూడదని... ఆటోమేషన్ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణా సామర్ధ్యాలను మరింత మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కోర్సులను అందించాలని సీఎం సూచించారు. వార్షిక నివేదికల్లోనూ సామర్ధ్యాన్ని ప్రతిఫలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో ఇచ్చిన ప్రజెంటేషన్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన అధికారులను అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్లు బిల్ గేట్స్‌ను కూడా ఆకట్టుకున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో గేట్స్ ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టులను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. అత్యుత్తమ ప్రమాణాలు అనుసరించాలిప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజె క్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాల్ని అన్నింటా అనుసరించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రజల నుంచి మంచి అభిప్రాయం వ్యక్తం అవుతుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారాన్ని మరింత రుచికరంగా ఉండేలా చూడాలని సీఎం సూచనలు చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక బెస్ట్ హాస్టల్‌ను మోడల్‌గా తీసుకుని మిగిలిన వాటిలోనూ అవే ప్రమాణాలను పాటించేలా చూడాలన్నారు.

అలాగే మహిళలపై జరుగుతు న్న నేరాల విషయంలో విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నేరాల రేటును తగ్గించే అంశంలో పోలీసు విభాగం తమ పూర్తి సామర్ధ్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యల్ని ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎప్పటికప్పుడు చెత్తను క్లియర్ చేయటంతో పాటు కలుషిత నీటి సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు డ్రోన్ వినియోగాన్ని పెంచి పౌరసేవలను మరింత సరళతరం చేయాలన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, సీఎస్ కె.విజయానంద్ పురపాలక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాకినాడ జేఎన్టీయూ విద్యార్థిని అరుణ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్శిటి కాకినాడ నాగవల్లి అమ్మాయిల హాస్టల్‌లో శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పాలసింగి గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థిని ఏ. అరుణ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదకరమని ప్రోగ్రెస్సివే డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పీడీఎస్‌యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పేర్కొన్నారు.ఈ ఘటన పట్ల పీడీఎస్‌యూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థిని ఆత్మహత్యకు దారితీసిన కారణాలపై పూర్తి స్థాయి, పారదర్శకమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలించి, ఎవరి నిర్లక్ష్యం లేదా వేధింపులు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.యూనివర్సిటీ హాస్టల్‌లలో మౌలిక సదుపాయాల లోపాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి అంశాలు ఉంటే వాటిని తక్షణమే సరిదిద్దాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.

ముఖ్యంగా అమ్మాయిల హాస్టల్‌లలో రెసిడెన్షియల్ వార్డెన్లను వెంటనే నియమించి, విద్యార్థినుల భద్రతను పటిష్టం చేయాలని కోరింది. హాస్టల్‌లలో సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థ, కౌన్సిలింగ్ సదుపాయాలు, అత్యవసర సహాయక హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేయడం ద్వారా ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొంది.విద్యార్థుల భద్రత మరియు సంక్షేమం విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని బి. సిద్ధూ ప్రభుత్వాన్ని కోరారు.

# వృద్ధులు, బాలలు, న్యాయసేవల పర్యవేక్షణ

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సందర్శన**



ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్. శ్రీలక్ష్మి సోమవారం గౌతమి జీవకారుణ్య సంఘంను సందర్శించి, వృద్ధుల యోగక్షేమాలు, వసతులను పరిశీలించారు. వృద్ధులకు అల్పాహార మరియు భోజన సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్‌లైన్ నంబర్ 15100ను సంప్రదించవలని శ్రీలక్ష్మి సూచించారు. తదుపరి కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహంను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, సహనశీలత వంటి లక్షణాలను అలవరుచుకొని మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. పర్యవేక్షణ గృహంలో ఎటువంటి సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని తెలిపారు.ఈ సందర్భనలో జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి వెంట గౌతమి జీవకారుణ్య సంఘం ప్రతినిధి, ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# తూర్పు గోదావరి జిల్లా స్పోర్ట్స్ వార్షిక క్యాలెండర్ విడుదల

**జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ (సాప్) ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా వార్షిక క్రీడా క్యాలెండర్–2026ను సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శ్రీ వై. మేఘా స్వరూప్ ఆవిష్కరించారు. జిల్లాలో క్రీడలను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించేందుకు, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ క్యాలెండర్ ఉపయుక్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో ఫిబ్రవరి నెలలో చదరంగం, సైక్లింగ్ పోటీలు ప్రారంభమవుతాయి. మార్చిలో మాస్టర్స్ అథ్లెటిక్స్, మాస్టర్స్ బ్యాడ్మింటన్, మాస్టర్స్ టెన్నిస్ పోటీలు నిర్వహించబడతాయి. ఏప్రిల్‌లో వాటర్ స్పోర్ట్స్, లాన్ టెన్నిస్ & సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ పోటీలు జరగనున్నాయి. మే నెలలో ఫుట్‌బాల్, బీచ్ వాలీబాల్, అథ్లెటిక్స్, బాక్సింగ్ పోటీలు, జూన్‌లో వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తారు.జూలై,ఆగస్టు నెలల్లో అమరావతి ఛాంపియన్ షిప్ ఎస్ ఎస్ డి –2026 పోటీలు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించబడతాయి. సెప్టెంబరులో వాలీబాల్, జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్ పోటీలు, అక్టోబరులో జూడో, హాకీ, బీచ్ ఫుట్‌బాల్ పోటీలు జరుగుతా యి. నవంబరులో ఖో-ఖో, కబడ్డీ, రైఫిల్ షూటింగ్, పారా అథ్లెటిక్స్, పారా స్విమ్మింగ్, పారా రైఫిల్ షూటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. డిసెంబరులో బీచ్ హ్యాండ్‌బాల్, బీచ్ కబడ్డీ, బీచ్ సపక్తాక్రావ్, బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించబ డతా యి. జిల్లాలోని క్రీడాకారులు, వి ద్యార్థులు, యువత పెద్ద సం ఖ్యలో ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి.ఎం.ఎం. శేషగిరి, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసు దేవరావు, యోగా శిక్షకులు నాగబాబు లు పాల్గొన్నారు.



# అప్రమత్తతో రహదారి ప్రమాదాల నివారణ

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం:
నిత్యం అప్రమత్తంగా ఉంటూ రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, జాతీయ, రాష్ట్ర రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు తదితర అజెండా అంశాలపై సంబంధిత అధికారులతో సమీ క్షించారు. గత సమావేశంలో గుర్తించిన సమస్యలకు అధికారులు పరిష్కరించిన అంశాలను ఒక్కొక్కటిగా ఆయన ఈ సందర్భంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను అరికట్టటం ప్రతి ఒక్క అధికారి బాధ్యత అని, ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ పరి ష్కారం చేపట్టడం ద్వారా ప్రమాదాలకు అవకాశం లేకుండా ఉంటుం దన్నారు. జాతీయ రహదారులకు చేరుకునే 28 ప్రాంతా లలోని అప్రోచ్ రహదారులకు అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గత సమావేశంలో ఆదేశించిన నేపథ్యంలో, ప్రస్తుతం ఐదు పూర్తి చేసి మార్కింగ్ చేశామని సంబంధిత అధికారులు కలెక్టర్ కి వివరించగా, మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. వాహనాల వేగ నియంత్రణ కోసం జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన డ్రమ్ములు రాత్రి సమయాలలో వాహన చోదకులకు సరిగా కనబడకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, డ్రమ్ములకు పూర్తిస్థాయిలో రేడియం స్టిక్కర్లు అతికించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులపై పయనించే ఆర్టీసీ బస్సులకు జిపిఎస్ పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విజయవాడ–



మచిలీపట్నం జాతీయ రహదారిపై ఉన్న కాలినడక వంతెనలకు (ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్) రాజకీయ నాయకులు, ఇతర ప్రకటనలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరల ఏర్పాటు చేయకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సమావేశంలో అదనపు ఎస్పీ వి నాయుడు, జిల్లా రవాణా అధికారి ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, భారత జాతీయ రహదారుల అధికార సంస్థ పిడి విద్యాసాగర్, జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు, ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట్రావు, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రాష్ట్ర రహదారులు, పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ గోడపత్రిక ఆవిష్కరణ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.నర నరసింహ నాయక్**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ
జాతీయ నులిపుగుగల నివారణా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహ నాయక్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం, కాకినాడ నందు జాతీయ నులిపుగుగల నివారణా కార్యక్రమం పై గోడపత్రికను ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమంనకు కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ, మంగళగిరి నుండి నోడల్ ఆఫీసర్ గా వచ్చిన జాయింట్ డైరెక్టర్ డా. జె. మల్లేశ్వరి వారు మాట్లాడుతూ జిల్లాలో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అంగన్వాడీ సెంటర్లు,స్కూల్స్ కళాశాలలో గోడపత్రికలు ప్రదర్శించి అవగాహన కల్పించడంతో పాటు జిల్లాలో ప్రజలందరూ వారి పిల్లలకు అనగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సుగల వారికి అల్బెండ జోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి కాపాడుకోవచ్చునని ,సమీప అంగన్వాడీ కేంద్రాలలో అన్నీ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్, మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ , ఇంజనీరింగ్ మరియు మెడికల్ కళాశాలల విధ్యార్ధిని విధ్యార్ధులకు మరియు పాఠశాలకు వెళ్లని పిల్లలకు కూడా నులిపురుగుల మాత్రలను ఉచితంగా ఇవ్వబడునని తెలియ చేశారు. 1-2 సంవత్సరములు గల పిల్లలకు సగం మాత్ర మరియు 2-19 సంవత్సరముల గల పిల్లలకు ఒక మాత్రను వేసుకోవాలని సూచించారు.1-5 సంవత్సరములు గల పిల్లలకు మాత్రను నీటిలో పొడిచేసి ఇవ్వాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహ నాయక్ మాట్లాడుతూ రేపు జరగబోవు కార్యక్రమాన్ని జిల్లాలో గల వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది అందరూ లైన్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నూటికి నూరు శాతం అమలు అయ్యేలాగా కృషి చెయ్యాలని ఆదేశించారు. 4,077 ఇన్స్టిట్యూషన్స్ లో ఉన్న , 4,38,904 మంది పిల్లలకు అల్బెండ్జోల్ మాత్రలు మింగించుటకు లక్ష్యం నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డా. జె. మల్లేశ్వరి , జిల్లా ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డా. కె.వి. సుబ్బరాజు, ఎన్.సి.డి.అండ్ ఆర్.బి.ఎస్.కె. డి.సి. డా. వి. అరుణ ,ఇన్ ఛార్జ్ డిస్ట్రిక్ట్ ఎపిడిమోలాజిస్ట్ డా. ప్రత్యూష, డిప్యూటీ డెమో కె. సూర్య చంద్రరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఇల్లు చేతికొచ్చాకే వాయిదా

**అన్విత10 /90 స్కీమ్‌తో సొంతింటి కల ఇక సులభం**

**కొత్త ప్రాజెక్టులతో భారీ విస్తరణ దిశగా శ్రీకారం**

**భారత్‌లో అగ్రశ్రేణి కంపెనీల్లో ఒకటిగా సంస్థ ఉన్నతి**

**అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్యుత రావు, సంస్థ బ్రాండ్ అంబాసిడర్ నందమూరి బాలకృష్ణ**

హైదరాబాద్ ప్రజాభూమి ప్రతినిధి
ప్రముఖ రియల్టీ సంస్థ అన్విత గ్రూప్ తాజాగా 10/90 స్కీమ్ ప్రకటించింది. ఫ్లాట్ ధరలో ముందస్తుగా 10 శాతం చెల్లిస్తే, ఇల్లు చేతికి వచ్చాకే కస్టమర్‌కు ఈఎంఐ ప్రారంభం అవుతుందని అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్యుత రావు , సంస్థ బ్రాండ్ అంబాసిడర్ నంద మూరి బాలకృష్ణ సంయుక్తంగా తెలిపారు. కంపెనీ బ్రాండ్ అంబాసిడర్, పద్మ భూషణ్ నంద మూరి బాలకృష్ణ చేతుల మీదుగా శనివారం స్కీమ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బొప్పన మీడియాతో మాట్లాడుతూ . 'చాలా మంది కస్టమర్లకు ఇతర లోన్స్ ఉంటా యి. దీంతో ఇల్లు చేతికి రాక పూర్వమే గృహ రుణం వాయిదా చెల్లించవలసి రావటం అదనపు భారం అవుతుంది. ఈ క్రమంలోనే నిర్మాణం పూర్తి చేసి కొనుగోలు దారులకు గృహం అందించే వరకు ఆ భారాన్ని కంపెనీ తీసుకుం టుంది. ఈ సౌలభ్యంతో ఎక్కువ మంది ఇల్లు తీసుకునేందుకు ముందుకు వస్తారు' అని తెలిపారు. "కస్టమర్ పెట్టిన ప్రతి రూపాయికీ విలువ చేకూర్చడం, అంతర్జాతీయ ప్రాజెక్టుల అనుభవం, అందుబాటు ధర, ప్లాటినమ్ రేటింగ్ స్టాండర్డ్స్.. ఈ ప్రత్యేకతలన్నీ అన్విత ప్రతిష్టను పెంచుతున్నాయి" అని బాలకృష్ణ అన్నారు. పలువురు కస్టమర్లకు ఈ సందర్భంగా నందమూరి నూతన గృహాల తాళాలను అందజేశారు.

**భారీ విస్తరణ దిశగా..**

అన్విత ఖాతాలో ప్రస్తుతం 1 కోటి చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉండగా, వీటి కింద 4,200 యూనిట్లు రానున్నాయి. వివిధ అనుమతుల దశల్లో 2 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో మూడు, వైజాగ్, విజయవాడలో ఒక్కో ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. ఈ అయిదు ప్రాజెక్టులకుగాను 11,000 యూనిట్లు కొలువుదీరనున్నాయి. 2029 నాటికి వీటిని కస్టమర్లకు అప్పగించాలని కంపెనీ కృతనిశ్చయంతో ఉంది. ఫ్లోర్ ప్లానింగ్, క్లబ్ హౌజ్, ఆంబియెన్స్, అమెనిటీస్ వంటి అంశాల్లో వినియోగదార్ల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాల తో ఈ ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని అచ్యుత రావు తెలిపారు.

**దేశంలో తొలిసారిగా స్కై వాక్..**

హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద అన్విత 'హై–9' ప్రాజెక్టు నిర్మితం అవుతోంది . 9 టవర్లలో 31 అంతస్తుల్లో 2,200 ఫ్లాట్స్ రూపుదిద్దుకో నున్నాయి. దేశంలో తొలిసారిగా అన్ని టవర్లను కలుపుతూ 1.6 కిలోమీటర్ల స్కైవాక్ ఏర్పాటు చేయటం అన్విత ప్రత్యేకత. కొల్లూరు వద్ద మరో ప్రాజెక్టు 'ఇవానా' తొలి దశ గడువు కంటే ఏడాది ముందే పూర్తి అయింది. రెండు టవర్లలో 450 యూనిట్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 1,400 యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయి. పోడియం లెవెల్‌లో ఫ్లాట్స్ నిర్మాణం చేపట్టకపోవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. గ్రీనరీకి పెద్ద పీట వేశారు. 3 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ కొలువుదీరుతోంది.

**మేడ్చల్ వద్ద పార్క్ సైడ్**

ఇక మేడ్చల్‌కు సమీపంలో అన్విత 'పార్క్ సైడ్' ప్రాజెక్ట్ 50 ఎకరాల్లో వస్తోంది. 15 క్లస్టర్స్‌గా 270 విల్లాలు ఏర్పాటు అవుతాయి. పార్కుతో ప్రతి విల్లాను అనుసంధానం చేస్తారు.

**విదేశీ గడ్డపై సైతం..**

తెలుగు నేలపై విజయవంతంగా ప్రాజెక్టులను చేపట్టిన అన్విత గ్రూప్ విదేశీ గడ్డపైనా జెండా ఎగురవేయాలని కృతనిశ్చయంతో ఉంది. యూఎస్‌లోని డల్లాస్ లో 17 ఎకరాల్లో గృహ సముదాయానికి కంపెనీ శ్రీకారం చుట్టింది. అలాగే అక్కడ అంతర్జాతీయ కార్పొరేట్ కార్యాలయం సైతం ఏర్పాటు చేస్తోంది. 500 ఎకరాల విస్తీర్ణంలో 1,700 విల్లాలతో కూడిన భారీ ప్రాజెక్టు సైతం రానుందని అచ్యుత రావు వెల్లడించారు. ఈ ఏడాదే దుబాయిలో రియల్టీ ప్రాజెక్టును లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.

**వేలల్లో ఉపాధి..**

అన్విత గ్రూప్‌నకు ఇప్పటికే 1,800 మంది కస్టమర్లు ఉన్నారు. దుబాయిలో పలు భారీ ప్రాజెక్టుల్లో కంపెనీ పాలుపంచుకుంది. ప్రస్తుతం కంపెనీలో ప్రత్యక్షంగా 300 మంది ఉద్యోగులు ఉన్నారు. పరోక్షంగా 6,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. మూడేళ్లలో సిబ్బంది సంఖ్య 1,000కి చేరుతుందని అచ్యుత రావు వెల్లడించారు. ఆ సమయానికి 15,000 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. భారత్‌లో అతిపెద్ద రియల్టీ కంపెనీల్లో ఒకటిగా అనతి కాలంలోనే సుస్థిర స్థానం సంపాదిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్స్ నాగభూషణం బొప్పన, శ్రీకాంత్, విజయ్ రాజ్, సెల్ కాన్ గురుస్వామి నాయుడు, మురళి, పవన్, సంతోష్ పాల్గొన్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677